TGTEL/25/A0827

# ప్రజా దివాస్

తెలుగు దినపత్రిక

prajadivvs57@gmail.com

సంపుటి : 3 సంచిక : 267 | ఆదివారం 20-09-2026 | ఎడిటర్: ఎస్ ఎన్ మౌనిక | పేజీలు : 8 వెల 3 /-

విలేఖరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ ... ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలి అనుకుంటున్నారా.. ? బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా ... ? అయితే రండి ... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..

సెల్ : 9000281049

నియోజకవర్గ ఇంచార్జ్‌లు, జిల్లా స్టాఫర్‌లు మండల రిపోర్టర్‌లు కావలెను...

## స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలతో యువతకు కొత్త అవకాశాలు: మోదీ

- భారత్ ఇప్పటివరకు 40 ఒప్పందాలపై సంతకాలు చేసింది; ఇవి యువత, వ్యాపారులు, రైతులు మరియు మహిళలకు కొత్త అవకాశాలను అందిస్తాయి.
- భారతీయ నైపుణ్యాలపై ప్రపంచవ్యాప్తంగా నమ్మకం పెరిగింది.
- ప్రధాని మోదీ వర్చువల్‌గా 51,000 కంటే ఎక్కువ నియామక పత్రాలను పంపిణీ చేశారు.



2లో..

## అమిత్ షాకు అస్వస్థత.. మెడికల్ కళాశాల ప్రారంభోత్సవానికి గైర్హాజరు



## చెక్-ఇన్ సమస్యతో పలు విమానాల ఆలస్యం.. ప్రయాణికుల ఆందోళన



దిల్లీ విమానాశ్రయంలో చెక్-ఇన్ సమస్యలు, ఇతర నిర్వహణ లోపాల వల్ల పలు విమాన సర్వీసులు ఆలస్యమయ్యాయి . దీంతో ప్రయాణికులు ఎయిర్‌పోర్టులో ఆందోళన చేపట్టారు. పేజి 2లో

## విశాఖ బీచ్‌లో ప్లాస్టిక్ వ్యర్థాలు,

### చెత్త తొలగించిన సీఎం చంద్రబాబు



రామ్‌నగర్: స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా విశాఖలోని ఆర్కే బీచ్ తీరంలో సీఎం చంద్రబాబు ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలను జీవీఎంసీ పారిశుద్ధ్య సిబ్బందితో కలిసి తొలగించారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులతో సీఎం మాట్లాడారు. విశాఖ బీచ్‌కు దేశంలోనే మంచి పేరుందని, పర్యాటకులు ఎక్కువగా సాగరతీరానికి వచ్చేందుకు మక్కువ చూపుతారని, అటువంటి బీచ్‌ను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత మీపైనే ఉందని సిబ్బందితో సీఎం అన్నారు.

పేజి 2లో ▶

# వరంగల్ ఎయిర్‌పోర్టుకు మంచి పేరు సూచించండి

హైదరాబాద్: వరంగల్ ఎయిర్ పోర్టు కు పేరు సూచించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 'ఎక్స్' వేదికగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజా ప్రభుత్వం కృషితో వరంగల్ విమానాశ్రయం కల సాకారం కాబోతోందన్నారు. బీఆర్ఎస్ నేతలు పదేళ్లపాటు కుటుంబ ప్రయోజనాలు, విలాసవంతమైన ఫామ్‌హౌస్‌లపైనే దృష్టి పెట్టారు తప్ప.. వరంగల్ విమానాశ్రయం సాధించటంపై దృష్టి సారించలేదని విమర్శించారు. విమానాశ్రయం భూసేకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.295 కోట్లు కేటాయించడంతో పాటు.. అవసరమైన భూమిని సేకరించి ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియాకు అప్పగించడంతో క్షేత్రస్థాయిలో కల రూపుదిద్దుకుంటోందన్నారు. ఇది కేవలం విమానాశ్రయం మాత్రమే కాదని.. పరిశ్రమలు, పర్యాటకం, విద్య, ఉద్యోగాలు, పెట్టుబడులకు కొత్త గేట్‌వే అని సీఎం అభివర్ణించారు. అభివృద్ధి చెందుతున్న, అనుసంధానించబడిన తెలంగాణకు కొత్త చిహ్నంగా నిలవనున్న వరంగల్ మామునూరు విమానాశ్రయం నుంచి ప్రయాణించేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు ముఖ్యమంత్రి పేర్కొన్నారు.మామునూరు విమానాశ్రయం ఏర్పాటుకు చేపడుతున్న చర్యలు కీలక దశకు చేరుకున్నాయి. అనుమతుల దగ్గర నుంచి భూసేకరణ, సాంకేతిక పరమైన పరిశీలన దశలను దాటుకొని నిర్మాణ పనులను మూడు ప్యాకేజీలుగా చేపట్టేందుకు ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా



పేజి 2లో ▶

## కేరళలో చికిత్స ముగించుకుని రాష్ట్రానికి వచ్చిన పవన్ కల్యాణ్



గన్నవరం: ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కేరళలో చికిత్స ముగించుకుని ఏపీకి చేరుకున్నారు. కృష్ణా జిల్లా గన్నవరం అంతర్జాతీయ వినాశ్రయంలో ఆయనకు నాయకులు, అధికారులు స్వాగతం పలికారు. అనంతరం పవన్ కల్యాణ్ అక్కడి నుంచి నేరుగా మంగళగిరిలోని జనసేన పార్టీ కార్యాలయానికి బయలుదేరి వెళ్లారు.

## ఇది కాలం తెచ్చిన కరవు కాదు..

### కాంగ్రెస్ తెచ్చిన కరవు: హరీశ్‌రావు

- శ్రీశైలంలో 84 టీఎంసీలు తీసుకున్నామని మంత్రి చెప్పారన్న హరీశ్‌రావు
- కల్వకుర్తికి ఇప్పటివరకు 8 టీఎంసీలు మాత్రమే ఎత్తిపోశారని వ్యాఖ్య
- 5 మోటార్లకు గాను 2 మోటార్లే నడుస్తున్నాయని ఆరోపణ
- మూడేళ్లలో ఏపీ 718 టీఎంసీలు, తెలంగాణ 216 టీఎంసీలు వినియోగించిందని పేర్కొన్నారు
- 2024-25లో తెలంగాణలో అతి తక్కువ నీటి వినియోగం జరిగిందని వ్యాఖ్య




2లో..

## ఎర్రవల్లి భూముల సర్వేలో మరో మలుపు



2లో..

## అట్టహాసంగా ప్రారంభమైన WAPL పోటీలు



2లో..

## పార్టీ ఫిరాయింపుల దుష్ట సంస్కృతిని తెచ్చిందే కేసీఆర్: టీపీసీసీ చీఫ్



2లో..

# సంపాదకీయం

## మాతృదేశంపై మానవీయ వెలుగులు

నా మేధో వ్యాసంగాలలో నేను చాలావరకు ఒంటరిగానే కృషి చేస్తాను. పూర్వ విద్యార్థుల సంఘాలకు దూరంగా ఉంటాను. వాట్సాప్ గ్రూపులలో చేరడం నాకు ఇష్టం లేదు. ప్రముఖ హాస్యనటుడు గ్రూచో మార్క్స్ ఆలోచనా విధానమే నాది కూడా. 'నన్ను సభ్యుడిగా చేర్చుకోవడానికి ఏ క్లబ్ అయితే సిద్ధంగా ఉంటుందో అలాంటి క్లబ్‌లో నేను ఎప్పటికీ చేరను' అని గ్రూచో అన్నాడు. ఢిల్లీలో ఉన్నప్పుడు (1980ల్లో) కొన్ని సంవత్సరాల పాటు పీపుల్స్ యూనియన్ ఫర్ డెమొక్రాటిక్ రైట్స్ (పీయూడీఆర్)కు సన్నిహితంగా మెలిగేవాణ్ణి. ప్రతి శనివారం త్రివేణి కళా సంఘంలో జరిగే పీయూడీఆర్ సమావేశాలకు హాజరవుతుండేవాణ్ణి. పరిశోధక విద్యార్థిగా నాకు లభించే ఉపకార వేతనం నుంచి ఒక స్వల్ప మొత్తాన్ని ఆ హక్కుల సంఘానికి ఇస్తుండేవాణ్ణి. ఒక సందర్భంలో పీయూడీఆర్ ఏర్పాటు చేసిన నిజనిర్ధారణ సంఘంలో సభ్యుడిగా కూడా ఉన్నాను.

ఆ హక్కుల సంఘంలో నేను ఎన్నడూ కీలక కార్యకర్తగా లేను. సహ ప్రయాణికుడిని, సానుభూతిపరుడిని మాత్రమే. పౌరహక్కుల పరిరక్షణలోను, ప్రజాస్వామిక చైతన్యాన్ని పెంపొందించడంలోనూ పీయూడీఆర్ కృషి పట్ల నాకు అపార గౌరవాభిమానాలు ఉన్నాయి. 1990ల్లో నేను ఢిల్లీ నుంచి బెంగళూరుకు మారాను. దీంతో ఆ హక్కుల సంఘంతో నా సన్నిహిత సంబంధం తెగిపోయింది. ఇటీవల ప్రచురితమైన అంకితా పాండే పుస్తకం 'దీవషీఎఅఅస్త్ర ాాశ్రీశ్రీఅవం: జఱఅఱశ్రీ ాఱఅవతీఱవం ాష్ఱఅజఱంఎ అఅ ×అఎఱఖ' చదివినప్పుడు పీయూడీఆర్‌తో నా సంబంధాలు జ్ఞాపకమొచ్చాయి. 'ఖశ్రీశ్రీఎ ఖష్ఱఅజఱంఎ'కు ఉదాహరణగా పౌర హక్కుల సంఘాలను ఆమె పేర్కొన్నారు. 'ప్రత్యక్ష, వ్యక్తిగత లేదా భౌతిక ప్రయోజన సంబంధం లేనివారు ఒక అణగారిన వర్గానికి మద్దతుగా చేపట్టే సామూహిక చర్య'గా 'అల్లే యాక్టివిజం'ను ఆమె నిర్వచించారు. భారతదేశ పౌరహక్కుల ఉద్యమాల్లో రెండు విస్తృత ధోరణులు ఉన్నాయని అంకితా పాండే వివరించారు. ఒకటి-- రాజ్యాంగంలో క్రోడీకరించిన పౌరుల హక్కుల రక్షణ కాగా, మరొకటి ప్రజల విస్తృత సామాజిక, ఆర్థిక హక్కుల సాధన.

1970ల్లో కలకత్తా కేంద్రంగా పనిచేసిన అసోసియేషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ డెమొక్రాటిక్ రైట్స్ (ఏపీడీఆర్) స్వతంత్ర భారతదేశంలో ప్రప్రథమ పౌర హక్కుల సంఘం. నక్సలైట్ ఉద్యమంతో సంబంధమున్న జైలు ఖైదీలపట్ల మానవతా దృక్పథంతో వ్యవహరించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు ఈ తొలి పౌరహక్కుల సంఘం విశేష కృషి చేసింది.

కాలక్రమానుసారంగా ఏపీడీఆర్ మొట్టమొదటి హక్కుల సంఘం అయినప్పటికీ విస్తృత కృషి చేసిన హక్కుల సంఘం మాత్రం పీయూడీఆర్ అని చెప్పవచ్చు. పలు దశాబ్దాల పాటు చేసిన కృషిలో దాదాపు 300 నివేదికలను ఈ సంఘం ప్రచురించింది. విచారణలో ఉన్న ఖైదీలపై పోలీసుల క్రౌర్యం, ఎన్‌కౌంటర్ మరణాలు, అసంఘటితరంగ కార్మికుల దుస్థితి, అడవులపై ఆదివాసీల హక్కులకు ఎసరు పెట్టిన చట్టాలు, మహిళలపై దాడులు, దౌర్జన్యాలు, దళితులపై దురాగతాలు, మతపరమైన మైనారిటీలపై వివక్ష మొదలైన అంశాలపై ఏపీడీఆర్ నివేదికలు పథ నిర్దేశకమైనవి. ఆ నివేదికల్లో అనేకం ఇప్పుడు ఏపీడీఆర్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయి. న్యూఢిల్లీ కేంద్రంగా పనిచేసిన పీపుల్స్ యూనియన్ ఫర్ సివిల్ లిబర్టీస్ (పీయూసీఎల్) మరో ప్రముఖ హక్కుల సంఘం. న్యాయకోవిదుడు జస్టిస్ వీఎం తార్కుండే సారథ్యంలో ఇది పలు రాష్ట్రాల్లో పనిచేసింది. ఆంధ్రప్రదేశ్ సివిల్ లిబర్టీస్ కమిటీ, హ్యూమన్ రైట్స్ ఫోరమ్ ఉభయ తెలుగు రాష్ట్రాలలో క్రియాశీలకంగా ఉన్నాయి. మహారాష్ట్రలో క్రియాశీలకంగా ఉన్న కమిటీ ఫర్ ది ప్రొటెక్షన్ ఆఫ్ డెమొక్రాటిక్ రైట్స్ వ్యవస్థాపకులలో అస్ఘర్ అలీ ఇంజినీర్ ఒకరు.

అంకితా పాండే పుస్తకంలోని ఒక అధ్యాయం భారతదేశంలోని పౌరహక్కుల సంఘాల ప్రధాన కార్యాచరణ రూపమైన 'నిజనిర్ధారణ నివేదికల (ఫ్యాక్ట్--ఫైండింగ్ రిపోర్ట్స్)పై దృష్టి సారించింది. హింసను ప్రేరేపించడంలోనూ, తద్వారా పౌరుల భద్రత, రక్షణ, ప్రజాస్వామ్య హక్కులను ఉల్లంఘించడంలోనూ ప్రభుత్వాధికారుల నేరపూరిత బాధ్యతను నిరూపించడానికి ఈ నివేదికలు ప్రయత్నిస్తాయి. ఈ నివేదికలు మూడు ముఖ్యమైన విధులు నిర్వర్తించాయని అంకితా పాండే వివరించారు. మొదటిది-- ప్రజల జ్ఞాపకాలను చట్టపరంగా ఉపయోగపడే ఆధారాలుగా మార్చాయి. నిజ నిర్ధారణ సంఘాలు ప్రజల వాంగ్మూలాలను క్రమబద్ధీకరించి, ధ్రువీకరించి ఒక నివేదిక రూపంలో భద్రపరిచాయి. తద్వారా వాటిని న్యాయస్థానాలు అంగీకరించేలా చేశాయి; రెండోది-- సంఘటనల పూర్వాపరాల చరిత్రను సవివరంగా నమోదు చేయడం; మూడోది-- పోలీసు రికార్డులు, పరిపాలనా పరమైన పత్రాలు, నివేదికలలోని లోపాలను గుర్తించడం, పరస్పర విరుద్ధ విషయాలను ఎత్తిచూపడం, తద్వారా వాస్తవాలను తారుమారు చేసిన రికార్డులను బయటపెట్టడం.

అధికారిక కథనాలను నిరాకరించి, వాటిలోని అసంగతాలు, పరస్పర వైరుధ్యాలను బహిర్గతం చేసి, తద్వారా ప్రజల, పత్రికల దృష్టిలో వాటి విశ్వసనీయతను ప్రభావదాయకంగా ప్రశ్నించడమే ఈ 'నిజ నిర్ధారణ' నివేదికల లక్ష్యం. ప్రభుత్వం పాల్పడిన తప్పుడు పనులపై అవి వెలుగులు ప్రసరించాయి. ప్రభుత్వాధికారుల పక్షపాతాలు, పాక్షికాభిప్రాయాలను అవి బాహాటపరిచాయి.

ఈ పౌరహక్కుల సంఘాల కార్యకర్తలు అందరూ స్వచ్ఛంద సేవకులే. రాజ్యాంగ స్ఫూర్తితో సముదాత్త ఆశయాల సాధనకు అంకితమై సమాజ శ్రేయస్సుకు నిస్వార్థంగా శ్రమిస్తున్న ఉదాత్త వ్యక్తులు. విదేశీ, కార్పొరేట్ నిధులు ఏ విధంగానూ తీసుకోరు. సమాజ దురభిప్రాయాలు, ప్రభుత్వాల వ్యతిరేకత నెదుర్కొంటూ అవిరామంగా, అవిశ్రాంతంగా పనిచేస్తున్న నిజమైన ప్రజా సేవకులు. బాహ్య ఒత్తిళ్లతో పాటు ఒక అంతర్గత సవాల్‌ను కూడా వారు ఎదుర్కొన్నారు: రాజ్యం పట్ల విమర్శనాత్మక వైఖరిని పాటిస్తూ అదే సమయంలో రాజకీయ పక్షాల ప్రభావం లేకుండా స్వతంత్రంగా వ్యవహరించడం. దీనితో పాటు జెండర్ న్యాయానికి సంబంధించిన ప్రశ్న కూడా వారిని వెంటాడింది. పీయూడీఆర్, ఏపీసీఎల్‌సీ ప్రముఖ కార్యకర్తల్లో పలువురు మహిళలు ఉన్నారు. పౌరులకు వ్యతిరేకంగా రాజ్య వ్యవస్థ పాల్పడుతున్న హింసాత్మక కార్యకలాపాలపైనే హక్కుల సంఘాలు తమ దృష్టిని కేంద్రీకరించాలని వారి పురుష సహచరుల వాదన.. మహిళా కార్యకర్తలు వారితో ఏకీభవించడం లేదు. కుటుంబ జీవిత పరిధిలో చోటు చేసుకుంటున్న హింస గురించి కూడా హక్కుల సంఘాలు పట్టించుకోవాలనేది మహిళా ఉద్యమకారుల వాదన. ప్రజాస్వామిక హక్కుల విస్తృత చట్రంలో ఒక ప్రధాన భాగంగా మహిళా హక్కులను అంతిమంగా హక్కుల సంఘాలు అంగీకరించాయి. పౌరహక్కుల ఉద్యమంలో పనిచేస్తున్న వారిలో విద్యావేత్తలు, పాత్రికేయులు, న్యాయవాదులు ప్రధానంగా ఉన్నారని అంకితా పాండే పేర్కొన్నారు. వేతన జీవులు అయిన ఈ మధ్యతరగతి విద్యావంతులు తమ మాతృదేశాన్ని మరింత న్యాయమైన, మానవీయ సమాజంగా రూపొందించేందుకు అంకితమైన ఆదర్శవాదులు. భారత రాజ్య వ్యవస్థ అభియోగాల మేరకు సుదీర్ఘకాలం జైలు నిర్బంధంలో ఉన్న న్యాయవాది, హక్కుల కార్యకర్త సుధా భరద్వాజ్ అభిప్రాయాన్ని పాండే తన పుస్తకంలో ఉటంకించారు: 'నేను జైలులో మూడు సంవత్సరాలు గడిపాను. నా జైలు జీవితం చాలా బాధాకరంగా ఉన్నదనడంలో సందేహమేమీ లేదు. అయితే నాకంటే దురదృష్టవంతులు చాలామంది ఉన్నారు. వారి దుస్థితికి రోదించాను. నా హృదయం ద్రవించింది. మీరు అటువంటి దుష్కర పరిస్థితుల్లో ఉన్నప్పుడు మీ గురించి మీరు బాధపడడం కష్టం. బాధల్లో ఉన్న ఇతరులకు మీరు సహాయం చేయాల్సి ఉంటుంది.'

కీర్తిశేషుడు సీవీ సుబ్బారావు (1953--94)దీ ఇటువంటి మానవీయ స్వభావమే. పీయూడీఆర్ కార్యకలాపాల్లో ఆయన చాలా సంవత్సరాల పాటు కీలకపాత్ర వహించారు. 1984లో సిక్కుల ఊచకోతపై పీయూడీఆర్ నివేదిక 'హు ఆర్ ది గిల్టీ'తో అంకిత పుస్తకం ప్రారంభమైనా సుబ్బారావు గురించి ఆమె ప్రస్తావించలేదు. ఆ నివేదిక ప్రధాన రచయిత సుబ్బారావే. అంకితా పాండే కథనంలో సుబ్బారావు ప్రస్తావన లేకపోవడాన్ని ఆమె తప్పుగా భావించలేము. ఎందుకంటే ఇతరుల కోసం తాను చేసిన పనిని ఆయన ఎప్పుడూ ఏ విధంగానూ చెప్పుకునేవారు కాదు. పీయూడీఆర్ కృషిలో తన ప్రమేయం గురించిన ప్రస్తావన రావడాన్ని ఆయన నిరాకరించేవారు. సుబ్బారావును ప్రత్యక్షంగా కలిసి, గమనిస్తేనే ఆయన ఎటువంటి ఉదాత్తుడో అర్థమవుతుంది. భారత ప్రజాస్వామ్యానికి ఆయన నిశ్చయంగా ఒక నిజమైన హీరో.

చిన్న చిన్న లోపాలు ఉన్నప్పటికీ అంకితా పాండే పుస్తకం విశిష్టమైనది. పౌరహక్కుల ఉద్యమాన్ని స్థూలంగా సమీక్షించిన విలువైన గ్రంథమది. అంకిత పుస్తకంతో పాటు దివంగత నీలాంజన్ దత్తా పుస్తకం 'సివిల్ లిబర్టీస్ మూవ్‌మెంట్ ఇన్ ఇండియా: ఫ్రమ్ కలోనియల్ టైమ్స్ టు ది ప్రజెంట్'ను కూడా చదవాలి. మీడియా ఉదాసీనత, పోలీసు వ్యవస్థ క్రూరత్వం, న్యాయవ్యవస్థ అలక్ష్యం, మోదీ ప్రభుత్వ క్రియాశీల వ్యతిరేకతతో సహా పలు అపాయాలు ప్రజాస్వామిక ఆలోచనాశీలురు అయిన పౌరులకు వాటిల్లుతున్న ప్రస్తుత సందర్భంలో ఆ రెండు పుస్తకాలకు మరింత ప్రాసంగికత ఉన్నది. పెరుగుతున్న కేంద్రీకృత అధికారం, నిరంకుశ పాలనా ధోరణులు, వేగంగా ప్రబలమవుతున్న మెజారిటీవాదం

## విశాఖ బీచ్‌లో ప్లాస్టిక్ వ్యర్థాలు,

మొదటిపేజీ తరువాయి

### మూరీ మిక్చర్ బాగుంది..

స్వర్ణాంధ్ర-స్వచ్ఛంధ్ర కార్యక్రమం అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు బీచ్ పరిసరాల్లోని చిరు వ్యాపారులను పలకరించారు. ఈ సందర్భంగా మూరీ మిక్చర్, పీనట్ మసాలా తయారు చేసి విక్రయిస్తున్న అట్టాడ నాగమణితో మాట్లాడారు. ఆమె స్వయంగా తయారు చేసిన మూరీ మిక్చర్‌ను సీఎం రుచి చూసి బాగుందని కితాబిచ్చారు. అనంతరం ఆమెకు డబ్బులు ఇచ్చి, కలిసి ఫొటో దిగారు. ఈ సందర్భంగా నాగమణి తన వ్యక్తిగత పరిస్థితిని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. వ్యక్తిగత కారణాలతో భర్తతో విడాకులు తీసుకున్నట్లు, ప్రస్తుతం తనకు స్థిరమైన ఆదాయం, ఆధారం లేదని తెలిపారు. ప్రభుత్వం తనను అదుకోవాలని కోరారు. ఆమె పరిస్థితిని తెలుసుకున్న సీఎం ఒంటరి మహిళగా ఆమెకు పింఛను అందేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.

ముఖ్యమంత్రి బీచ్‌లోకి రాగానే శానిటరీ ఇన్‌స్పెక్టర్ గోవింద్‌తో మాట్లాడారు. బీచ్‌లో పారిశుధ్య నిర్వహణ ఎలా కొనసాగుతోంది? వినాయక నిమజ్జనాలు ఎక్కువగా జరిగే సమయంలో వ్యర్థాలు ఎంత సమయంలో, ఏ విధంగా తొలగిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. దీనికి గోవింద్ సమాధానమిస్తూ జీవీఎంసీ కమిషనర్ నిరంతరం పారిశుధ్య పనులను పర్యవేక్షిస్తున్నారని, రాత్రి ఒంటిగంట వరకు నిమజ్జనాలు జరిగినా ఉదయం ఆరు గంటలకల్లా బీచ్‌ను పూర్తిగా పరిశుభ్రం చేస్తున్నామని వివరించారు. మూడు షిఫ్టుల్లో మొత్తం 42 మంది కార్మికులు విధులు నిర్వహిస్తూ, సందర్శకులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు సీఎంకు తెలిపారు.

## అట్టహాసంగా ప్రారంభమైన WAPL పోటీలు

మొదటిపేజీ తరువాయి

అమరావతి: మంగళగిరి స్టేడియంలో ఉమెన్ ఏపీఎల్ పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఉమెన్ ఏపీఎల్ ట్రోఫీని నారా బ్రాహ్మణి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారత జట్టు మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్‌తోపాటు విజయవాడ ఎంపీ, ఏసీఏ అధ్యక్షుడు కేశినేని శివనాథ్, కార్యదర్శి సానా సతీష్, గవర్నింగ్ కౌన్సిల్ ఛైర్మన్ సుజయ్ కృష్ణరంగారావు, సినీ నటి స్నిగ్ధ తదితరులు పాల్గొన్నారు. హేమచంద్ర, గీతామాధురి పాటలతో అలరించారు.

## పార్టీ ఫిరాయింపుల దుష్ట సంస్కృతిని తెచ్చిందే కేసీఆర్: టీపీసీసీ చీఫ్

మొదటిపేజీ తరువాయి

దానం నాగేందర్ విషయంలో కోర్టు తీర్పు బీఆర్ఎస్, కేసీఆర్‌కి చెంపపెట్టు లాంటిదని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. కోర్టు తీర్పును తాము స్వాగతిస్తున్నట్లు తెలిపారు. ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానం కాంగ్రెస్‌దేనని ధీమా వ్యక్తం చేశారు. "పార్టీ ఫిరాయింపుల దుష్ట సంస్కృతిని తెచ్చిందే కేసీఆర్. తెదేపాలో గెలిచిన తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను, కాంగ్రెస్‌లో గెలిచిన సబితను బీఆర్ఎస్‌లో చేర్చుకుని మంత్రులను చేశారు. ప్రభుత్వాలను పడగొట్టి.. పార్టీలను చీల్చిన చరిత్ర భాజపాది. దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థను భాజపా నాశనం చేస్తోంది" అని టీపీసీసీ చీఫ్ వ్యాఖ్యానించారు.

## ఎర్రవల్లి భూముల సర్వేలో మరో మలుపు

మొదటిపేజీ తరువాయి

ఎర్రవల్లి: సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం ఎర్రవల్లి(జుతీతీఞఙఞశ్రీశ్రీఱ)లో భూముల సర్వే మరో మలుపు తిరిగింది. కేసీఆర్ ఫామ్‌హౌస్ సమీపంలోని 325 సర్వే నెంబరులో 388 ఎకరాల భూమిని రెవెన్యూ అధికారులు సర్వే చేస్తున్నారు. అయితే, ఈ భూముల్లో తమకూ వాటా ఉందంటూ శివారు వెంకటాపూర్ గ్రామస్థులు ఆందోళనకు దిగారు. 388 ఎకరాల్లో ఎర్రవల్లి గ్రామస్థులకు 250 ఎకరాలు మాత్రమే ఉందని, మిగిలిన భూమిలో తమకూ హక్కులు ఉన్నాయని వెంకటాపూర్ వాసులు చెబుతున్నారు. కాస్రా, సిత్వార్ రికార్డుల ఆధారంగా సర్వే నిర్వహించాలని డిమాండ్ చేశారు. గతంలో అధికారులు, సిబ్బంది చేసిన తప్పిదాల కారణంగానే భూ రికార్డుల్లో మార్పులు చోటు చేసుకున్నాయని ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం జరుగుతున్న సర్వేలో తమకు అన్యాయం జరగకుండా చూడాలని అధికారులను కోరుతున్నారు.

### జన్వాడ ఫామ్‌హౌస్‌ను పరిశీలించిన కాంగ్రెస్ నేతలు

### రైతులకు నోటీసులు ఇస్తున్న అధికారులు

ఎర్రవల్లిలోని సర్వే నెంబరు 325లో వ్యవసాయం చేసుకుంటున్న రైతులకు అధికారులు నోటీసులు ఇచ్చారు. విడతల వారీగా నోటీసుల ప్రక్రియ కొనసాగుతోంది. మొత్తం 215 మందికి నోటీసులు ఇవ్వాలని అధికారులు నిర్ణయించగా.. ఇవాళ 50మంది రైతులకు జారీ చేశారు. సర్వే నెంబరు 325లో ఈనెల 21 నుంచి 4 విడతల్లో సర్వే కొనసాగనుంది. 21వ తేదీన రైతులు భూమి వద్దకు వచ్చి వివరాలు తెలియజేయాలని నోటీసులో పేర్కొన్నారు.

## యూపీఐ పేమెంట్లు స్వీకరించబోం.. నగదు మాత్రమే!




ఢిల్లీ: కేంద్రం తీసుకొచ్చిన మర్చంట్ డిస్కౌంట్ రేట్ విధానంపై వ్యతిరేకత వ్యక్తమవుతోంది. తాము యూపీఐ చెల్లింపులు స్వీకరించబోమని, నగదు మాత్రమే తీసుకుంటామని కొందరు వ్యాపారులు బోర్డులు పెడుతున్నారు. ఒకవేళ యూపీఐ పేమెంట్ చేస్తే అదనంగా చెల్లించాలంటున్నారు. ఢిల్లీ శివారులోని ఘజియాబాద్‌లో ఈ తరహా బోర్డులు ఎక్కువగా దర్శనమిస్తున్నాయి.

పెద్ద వ్యాపార సంస్థలు, ఇ-కామర్స్ సంస్థలతో (పీ2ఎం) చేసే రూ.2000కు మించిన లావాదేవీలపై 0.4 శాతం ఎండీఆర్ విధిస్తున్నట్లు కేంద్రం ప్రకటించిన సంగతి తెలిసిందే. అక్టోబర్ 15 నుంచి దీనిని అమలు చేయనున్నారు. కాగా, దీనిపై వ్యాపారుల నుంచి నిరసనలు వ్యక్తమవుతున్నాయి. అదనపు ఖర్చును భరించేందుకు వారు ఇష్టపడటం లేదు. ఎండీఆర్ అమల్లోకి వచ్చిన తర్వాత వీలైనంత వరకు నగదునే చెల్లించాలని పెద్ద మొత్తంలో కొనుగోళ్లు చేసేవారిని ఇప్పటి నుంచే సిద్ధం చేస్తున్నారు.

## స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలతో యువతకు కొత్త అవకాశాలు: మోదీ

మొదటిపేజీ తరువాయి

భారత్ పలు దేశాలతో కుదుర్చుకున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు దేశీయ యువతకు కొత్త అవకాశాలను కల్పిస్తాయని ప్రధాని మోదీ (ూవీ వీశీఱ) తెలిపారు. దేశీయ నైపుణ్యాలపై ప్రపంచవ్యాప్తంగా విశ్వాసం పెరిగిందన్నారు. వర్చువల్‌గా నిర్వహించిన రోజ్‌గార్ మేళాలో ఆయన ఈ మేరకు వ్యాఖ్యానించారు. కొత్తగా ఎంపికైన అభ్యర్థులకు 51 వేల కంటే ఎక్కువ నియామక పత్రాలను జారీ చేశారు.

'భారత్ ఇప్పటివరకూ 40 స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలపై సంతకాలు చేసింది. వ్యాపారులు, రైతులు, మహిళలు.. ఇలా ప్రతి ఒక్కరికీ కొత్త అవకాశాలు లభిస్తాయి. ప్రపంచంలోనే మూడో ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదిగింది. గుర్తింపు పొందిన స్టార్టప్‌లు దాదాపు సగం వరకు టైర్-2 టైర్-3 నగరాల నుంచే పుట్టుకొస్తున్నాయి. దేశీయ లక్ష్యాల సాధనకు యువతే కీలకం' అని మోదీ అన్నారు. యువతకు సమగ్ర అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమన్నారు.

## అమిత్ షాకు అస్వస్థత.. మెడికల్ కళాశాల ప్రారంభోత్సవానికి గైర్హాజరు

మొదటిపేజీ తరువాయి

హుబ్బళ్లి: కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అస్వస్థతకు గురయ్యారు. షెడ్యూల్ ప్రకారం ఇవాళ (శనివారం) ఆయన కర్ణాటకలోని హుబ్బళ్లిలో రూ.700 కోట్లతో నిర్మించిన కేఎల్ఈ జగద్గురు గంగాధర్ మహాస్వామిగళు మూరుసావిరమఠ్ మెడికల్ కళాశాల నూతన భవనంతోపాటు, 1,200 పడకల కేఎల్ఈ హాస్పిటల్ అండ్ మెడికల్ రీసెర్చ్ సెంటర్‌ను ప్రారంభించాల్సి ఉంది. ఈ క్రమంలో, శుక్రవారం రాత్రే ఆయన హుబ్బళ్లిలోని హోటల్‌కు చేరుకున్నారు.

అక్కడ అస్వస్థతకు గురికావడంతో వైద్యుల సలహా మేరకు కార్యక్రమానికి హాజరుకాకుండా హోటల్‌లోనే ఉండిపోయారు. అమిత్ షా గైర్హాజరైన నేపథ్యంలో కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి, కర్ణాటక వైద్య విద్యాశాఖ మంత్రి శరణ్ ప్రకాశ్ పాటిల్, మాజీ సీఎం బసవరాజ్ బొమ్మై ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా కేఎల్ఈ సొసైటీ ఛైర్మన్, రాజ్యసభ మాజీ ఎంపీ ప్రభాకర్ కోరే మాట్లాడుతూ.. ఈ చరిత్రాత్మక కార్యక్రమానికి అమిత్ షా హాజరు కావాల్సి ఉన్నప్పటికీ.. ఆరోగ్య కారణాల రీత్యా దూరంగా ఉన్నారని వెల్లడించారు.

## చెక్-ఇన్ సమస్యతో పలు విమానాల ఆలస్యం.. ప్రయాణికుల ఆందోళన

మొదటిపేజీ తరువాయి

శనివారం ఉదయం ఢిల్లీ నుంచి బయల్దేరాల్సిన నాలుగు దేశీయ, ఓ అంతర్జాతీయ విమానాలు ఆలస్యమయ్యాయి. దీనివల్ల వందల సంఖ్యలో ప్రయాణికులు ప్రభావితమయ్యారు. టెర్మినల్ 1లో చెక్-ఇన్ సిబ్బంది విధులకు హాజరు కాకపోవడంతో కొన్ని గంటల పాటు చెక్-ఇన్ ప్రక్రియకు అంతరాయం కలిగిందని అధికారులు వెల్లడించారు. ప్రయాణికులకు కలిగిన అసౌకర్యానికి స్పైస్‌జెట్ (ాజూఱషవజీవ) ఎయిర్‌లైన్స్ క్షమాపణలు

## వరంగల్ ఎయిర్‌పోర్టుకు మంచి పేరు సూచించండి

మొదటిపేజీ తరువాయి

ఇప్పటికే రెండు ప్యాకేజీల పనులకు వేర్వేరుగా టెండర్లు పిలిచి ప్రక్రియను పూర్తి చేసిన విషయం తెలిసిందే. విమానాశ్రయం నిర్మాణాలు జరిగే ప్రాంగణం 953 ఎకరాల చుట్టూ ప్రహరీ నిర్మాణం తొలి ప్యాకేజీలో చేపట్టనున్నారు. రన్‌వే, ఆవరణలో పార్కింగ్, సీవరేజ్ వ్యవస్థ నిర్మాణ పనులను రెండో ప్యాకేజీలో ప్రతిపాదించారు. ఇక ఆఖరు ప్యాకేజీ పనులైన టెర్మినల్ భవనం, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ టవర్, ఫైర్ స్టేషన్, విద్యుత్తు సబ్‌స్టేషన్ నిర్మాణాలను రూ.213.59 కోట్లతో చేపట్టనున్నారు. ఈ పనులకు సంబంధించి తాజాగా టెండర్లు పిలిచి నవంబరు నాటికి పూర్తయ్యేలా కార్యాచరణను సిద్ధం చేశారు. డిసెంబరులో శంకుస్థాపనకు ఏర్పాట్లు చేయనున్నట్లు ఏఏఐ వర్గాల ద్వారా తెలిసింది.

## ఇది కాలం తెచ్చిన కరవు కాదు..

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: కృష్ణా జలాల్లో మన వాటా వాడుకోవడంలో తెలంగాణ పూర్తిగా విఫలమైందని మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

"ఈ ఏడాది శ్రీశైలంలో ఇప్పటికే 84 టీఎంసీలు తీసుకున్నట్టు మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అసెంబ్లీలో చెప్పారు. కల్వకుర్తికి ఇప్పటి వరకు కేవలం 8 టీఎంసీలు మాత్రమే ఎత్తిపోసి.. 84 టీఎంసీలు అని చెప్పారు. కల్వకుర్తికి నీళ్లు ఎత్తిపోసే.. 5 మోటార్లకు గాను కేవలం 2 మోటార్లు నడుపుతున్నారు. 2024, 2025లో కృష్ణానదిలో అత్యధిక నీళ్లు వాడుకున్నామని మంత్రి ప్రకటించారు. కానీ, ఈ మూడేళ్లలో తెలంగాణ అతి తక్కువ వాడుకున్నట్టు కేఆర్ఎంబీ లెక్కలు చెబుతున్నాయి. ఈ మూడేళ్లలో ఏపీ 718 టీఎంసీలు వాడితే.. తెలంగాణ కేవలం 216 టీఎంసీలు వాడింది. తెలంగాణ ఏర్పడిన తర్వాత అతితక్కువ వినియోగం 2024-25లో జరిగింది. నీళ్లుండి, మోటార్లు ఉండి, వ్యవస్థ ఉండి నడపలేకపోవడమంటే.. ఇది కాలం తెచ్చిన కరవు కాదు, కాంగ్రెస్ తెచ్చిన కరవు. ఏపీ ప్రభుత్వం పోతిరెడ్డిపాడు, వెలిగొండకు నీళ్లు తరలించుకుపోతోంది?ణ్ణ అని హరీశ్‌రావు ఆరోపించారు.

## 'ఇండియా పోస్ట్' పేరిట గిఫ్ట్‌ల ప్రచారం నిజమేనా?




భారతీయ తపాలా శాఖ'డాక్ సేవా గిఫ్ట్స్' అనే పథకం పేరిట గిఫ్ట్‌లను పంపిణీ చేస్తోందంటూ సామాజిక మాధ్యమాల్లో ప్రచారం జరుగుతోంది. ఈ ప్రచారంపై పీఐబీ ఫ్యాక్ట్‌చెక్ విభాగం స్పందించింది. ఆ క్లెయిమ్ పూర్తి అవాస్తవమని తేల్చి చెబుతూ 'ఎక్స్' వేదికగా పోస్టు పెట్టింది. డాక్ సేవా గిఫ్ట్స్ అనే పేరుతో ఉన్న ఏవైనా బహుమతులు, రివార్డులు, లక్కీడ్రా పథకాలతో ఇండియా పోస్టుకు ఎలాంటి సంబంధంలేదని స్పష్టం చేసింది.

ప్రజలు అనుమానాస్పద వెబ్‌సైట్‌లు, లింక్‌లపై క్లిక్ చేయొద్దని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేసింది. అలాగే, వ్యక్తిగత సమాచారం, బ్యాంకు ఖాతా వివరాలు, ఓటీపీ, ఆధార్ నంబర్ వివరాలను ఎవరితోనూ షేర్ చేయొద్దని సూచించింది. కేంద్ర ప్రభుత్వానికి సంబంధించి ఏదైనా అనుమానాస్పద సమాచారం (లింక్‌లు, మెసేజ్‌లు, ఫొటోలు, వీడియోలు) గుర్తిస్తే వెంటనే పీఐబీ ఫ్యాక్ట్‌చెక్ వాట్సప్ నంబర్ 8799711259, ఈ-మెయిల్ ఝఖష్ఎష్ట్రవషఎఏజూఱఎ.వ్రశీఱ.ఱఅ ద్వారా సమాచారం ఇవ్వాలని కోరింది.

# విధి నిర్వహణలో దెబ్బతిన్న జీపీ కార్మికుడికి? నష్టపరిహారం చెల్లించాలి: ఏఐటీయూసీ

- కాలికి ఆపరేషన్ అయినా పట్టించుకోని అధికారులు: గ్రామపంచాయతీ వర్కర్ ముత్తయ్య ఆవేదన
- కార్మికుడికి బకాయి వేతనాలు, ఆర్థిక సాయం అందించాలి: కడారి రాములు డిమాండ్



వేములవాడ / సెప్టెంబర్ 19 ప్రజాదివాస్

విధి నిర్వహణలో గాయపడిన గ్రామపంచాయతీ కార్మికుడిని వెంటనే ఆదుకోవాలని, నష్టపరిహారంతో పాటు నిలిచిపోయిన వేతనాన్ని చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు డిమాండ్ చేశారు. వేములవాడ అర్బన్ మండలం చింతల్ ఠాణ ఆర్అండ్ఆర్ గ్రామానికి చెందిన పసుల ముత్తయ్య గత నాలుగేళ్లుగా గ్రామపంచాయతీలో వాటర్ సప్లై కార్మికుడిగా పనిచేస్తున్నారు. గత నెల రెండో శనివారం విధి నిర్వహణలో ఉండగా ఆయన కాలికి తీవ్ర గాయమైంది. ఆ గాయం సెప్టిక్ కావడంతో ఆస్పత్రిలో చేరి ఆపరేషన్ చేయించుకోగా, దాదాపు రూ.2 లక్షల వరకు ఖర్చయింది. అయితే ఇప్పటివరకు ఏ అధికారి కూడా బాధితుడిని పరామర్శించకపోవడం శోచనీయమన్నారు. ఆపరేషన్ ఖర్చుల నిమిత్తం కార్మికుడి భార్య పంచాయతీ కార్యదర్శిని సంప్రదించి ఒక నెల వేతనం ఇవ్వాలని కోరగా, 'నేను వచ్చినప్పటి నుంచి అతను పనికి రాలేదు, ఆయన గురించి నాకు తెలియదు' అని బాధ్యతా రాహిత్యంగా జవాబిచ్చారని రాములు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయమై స్పందించిన ఏఐటీయూసీ బృందం శనివారం బాధితుడు ముత్తయ్యను పరామర్శించి పరామర్శ లేఖతో పాటు ధైర్యం చెప్పారు. అనంతరం రాములు మాట్లాడుతూ.. ప్రమాదానికి గురైన కార్మికుడికి నిలిచిపోయిన 15 రోజుల వేతనంతో పాటు తక్షణమే ఆర్థిక సాయం అందించాలని, వైద్య ఖర్చులకు తగిన నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

# మత్తు పదార్థాలపై పోలీసుల ఉక్కుపాదం

- గంభీరావుపేటలో నార్కోటిక్ డాగ్స్‌తో ముమ్మర తనిఖీలు

గంభీరావుపేట మండలం / సెప్టెంబర్ 19 ప్రజాదివాస్



మాదకద్రవ్యాల నియంత్రణే లక్ష్యంగా గంభీరావుపేట మండలంలో పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు. ఎస్సై శ్రీకాంత్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది ప్రత్యేకంగా నార్కోటిక్ డాగ్స్‌తో స్థానిక టీ కొట్లు, కిరాణా దుకాణాలు, పాన్ షాపుల్లో ముమ్మరంగా సోదాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు దుకాణాలను క్షుణ్ణంగా పరిశీలించిన పోలీసులు, మాదకద్రవ్యాల విక్రయాలు లేదా వినియోగంపై స్థానికులను, నిర్వాహకులను ఆరా తీశారు. అనంతరం ఎస్సై శ్రీకాంత్ మాట్లాడుతూ.. యువత బంగారు భవిష్యత్తును నాశనం చేసే మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. గ్రామాలు, మండలాల్లో ఎక్కడైనా అనుమానాస్పదంగా మాదకద్రవ్యాల విక్రయాలు జరుగుతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను రహస్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. గంభీరావుపేటను సంపూర్ణంగా 'డ్రగ్‌ఫ్రీ' మండలంగా తీర్చిదిద్దేందుకు ఇటువంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు.

# వేములవాడ యువకుడు హైదరాబాద్‌లో బలవన్మరణం

- హాస్టల్ గదిలో ఫ్యాన్‌కు వేలాడుతూ ఎంఎల్ఆర్ కాలేజ్ విద్యార్థి

వేములవాడ / సెప్టెంబర్ 19 ప్రజాదివాస్

మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా దుండిగల్ పరిధిలోని బహదూర్‌పల్లిలో బీటెక్ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న సంఘటన జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం అగ్రహారం గ్రామానికి చెందిన సాయిచరణ్ (20) బహదూర్‌పల్లి ప్రాంతంలో వారాహి బాయ్స్ హాస్టల్‌లో స్నేహితులతో కలిసి ఉంటూ ఎంఎల్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ మూడో సంవత్సరం చదువుతున్నాడు. గురువారం రాత్రి 8 గంటలకు స్నేహితులు సినిమాకు వెళ్లగా, సాయిచరణ్ ఒక్కడే హాస్టల్ రూమ్‌లో ఉన్నాడు. అర్ధరాత్రి రూమ్‌కు వచ్చిన స్నేహితులు డోర్ కొట్టగా తీయకపోవడంతో, చరణ్ నిద్రపోయి ఉంటాడని భావించి వారు మరో గదిలో పడుకున్నారు. శుక్రవారం ఉదయం 8 గంటల సమయంలో స్నేహితులు డోర్ కొట్టినా తీయకపోవడంతో బద్దలుకొట్టి చూడగా, సాయిచరణ్ సీలింగ్ ఫ్యాన్‌కు ఉరివేసుకొని వేలాడుతూ కనిపించాడు. వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేసి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మృతుడి తండ్రి శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు



నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అతడి ఆత్మహత్యకు గల కారణాలు ఇంకా తెలియరాలేదు.

# అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యల దుమారం: హమారా ప్రసాద్ అరెస్టును స్వాగతించిన జాతీయ మాల మహానాడు

- చందుర్తిలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం

చందుర్తి మండలం / సెప్టెంబర్ 19 ప్రజాదివాస్



చందుర్తి మండల కేంద్రంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన హమారా ప్రసాద్‌పై చట్టపరమైన చర్యలు తీసుకుని అరెస్టు చేయడాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు. జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించామన్నారు. ఈ ఆందోళనలకు స్పందించి హమారా ప్రసాద్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినందుకు పోలీస్ శాఖకు, న్యాయవ్యవస్థకు, న్యాయవాదులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో అంబేద్కర్ గురించి ఎవరైనా అనుచిత వ్యాఖ్యలు చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు మండల అధ్యక్షులు ఆసినిపర్తి ఏసుకుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ బండి శ్రవణ్ కుమార్, ఉపాధ్యక్షులు నీరటి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో జడ్పీహెచ్ఎస్ నామాపూర్ విద్యార్థుల సత్తా

ముస్తాబాద్/ సెప్టెంబర్ 19 ప్రజా దివాస్



రాజీవ్ నగర్ మినీ స్టేడియం సిరిసిల్లా లో ఈరోజు జరిగిన అథ్లెటిక్ పోటీలలో నామాపూర్ విద్యార్థులు సత్తా చాటారు. అండర్ 14 బాయ్స్ ట్రైయాతలాన్-బి విభాగంలో జి. హర్షవర్ధన్ ప్రథమ స్థానం మరియు అండర్ 16 బాయ్స్ లాంగ్ జంప్ విభాగంలో జి.లోకేష్ ప్రథమ స్థానం మరియు అండర్ 16 బాయ్స్ 60 మీటర్ విభాగంలో వై అద్విక్ ప్రథమ స్థానం సాధించి హన్మకొండ జవహర్లాల్ నెహ్రూ స్టేడియం నందు సెప్టెంబర్ 26 27 తేదీలలో జరిగే తెలంగాణ జూనియర్ అథ్లెటిక్స్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను మరియు వ్యాయామ ఉపాధ్యాయులు కుంట శ్రీనివాస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు హనుమంత రెడ్డి మరియు పాఠశాల ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు యువకులు అభినందించారు.

# స్థానిక సంస్థలను సందర్శించిన విద్యార్థులు

- ప్రభుత్వ కార్యాలయాల పనితీరుపై ప్రత్యక్ష అవగాహన



పీఎం శ్రీ ఎంపీపీ ఎస్ వీర్నపల్లి ,ఎంపీపీ ఎస్ వీర్నపల్లి(గూ/చీ) విద్యార్థులకు స్థానిక పరిపాలన, ప్రజాసేవలు మరియు ప్రభుత్వ కార్యాలయాల పనితీరుపై ప్రత్యక్ష అవగాహన కల్పించేందుకు స్థానిక సంస్థల సందర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు పోలీస్ స్టేషన్, గ్రామ పంచాయతీ కార్యాలయం, ఎం ఆర్ ఓ కార్యాలయం, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మరియు ఎంపీడీవో కార్యాలయాలను సందర్శించారు. ఆయా కార్యాలయాల్లో నిర్వహించే విధులు, ప్రజలకు అందించే సేవలు, గ్రామీణాభివృద్ధిలో వాటి పాత్ర గురించి సంబంధిత అధికారులు, సిబ్బంది విద్యార్థులకు వివరించారు.పాఠ్యపుస్తకాల్లో నేర్చుకున్న అంశాలను ప్రత్యక్షంగా పరిశీలించడం ద్వారా విద్యార్థుల్లో పౌర అవగాహన, పరిశీలనా శక్తి, ప్రశ్నించే తత్వం మరియు సామాజిక బాధ్యత పెంపొందించడమే కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రజిత, రాజశేఖర్, ఉపాధ్యాయులు ప్రవీణ, మౌనిక, మనోజ్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులకు వివరాలు అందించిన ఆయా కార్యాలయాల అధికారులు, సిబ్బందికి పాఠశాల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

# రాజన్న సిరిసిల్ల ప్రభుత్వ పాఠశాలలో వినూత్న ప్రయోగం: రోబో టీచర్‌తో తల్లిదండ్రుల సమావేశం

- తెలంగాణలోనే తొలిసారి..
సర్కారు బడిలో 'రోబో టీచర్' సందడి!

రాజన్న సిరిసిల్ల జిల్లా / సెప్టెంబర్ 19 ప్రజాదివాస్



సిరిసిల్లలోని గీతానగర్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో నిర్వహించిన తల్లిదండ్రుల సమావేశం వినూత్న ప్రయోగానికి వేదికైంది. ఈ సమావేశంలో ఇండస్ ల్యాబ్ వారు పాఠశాలకు బహుకరించిన రోబో టీచర్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలల్లోనే ఇది మొదటి రోబో టీచర్ కావడం గమనార్హం. కార్యక్రమం ప్రారంభంలో హెచ్ఎం శారద విద్యార్థుల ప్రగతి, సాధించాల్సిన సామర్థ్యాల గురించి వివరించారు. అనంతరం ఉపాధ్యాయులు మైలారం తిరుపతి, రాజలింగం, భూపాల్ రెడ్డి, తిరుపతి, స్వప్న, విమోచన, అర్చన, మంజుల తదితరులు విద్యార్థుల సమస్యలు, వారి భవిష్యత్ ప్రణాళికలపై మాట్లాడారు. అనంతరం రోబో టీచర్‌తో తల్లిదండ్రులకు ప్రత్యేకంగా ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యాబోధన, పిల్లల ప్రగతిపై తల్లిదండ్రులు అడిగిన పలు ప్రశ్నలకు రోబో టీచర్ ఎంతో స్పష్టంగా సమాధానాలిస్తూ వారి సందేహాలను నివృత్తి చేసింది. సాంకేతిక పరిజ్ఞానంతో రోబో టీచర్ నేరుగా మాట్లాడటం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆనందం, సంతృప్తి వ్యక్తం చేశారు.

# చందుర్తి సింగిల్ విండో చైర్మన్‌గా గసికంటి ప్రభాకర్ నియామకం

- రైతుల సంక్షేమానికి శ్రమిస్తా: చందుర్తి సొసైటీ చైర్మన్ ప్రభాకర్

చందుర్తి మండలం / సెప్టెంబర్ 19 ప్రజాదివాస్



చందుర్తి సింగిల్ విండో కో-ఆపరేటివ్ సొసైటీ చైర్మన్‌గా ఎనగంటి గ్రామనికి చెందిన గసికంటి ప్రభాకర్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. అలాగే పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు, రైతులు, సహకార సంఘం సభ్యులు ఆయనను కలిసి పూలమాలలతో అభినందించారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన ప్రజాప్రతినిధులకు, నాయకులకు ప్రభాకర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతుల సంక్షేమం, సహకార సంఘం అభివృద్ధియే ధ్యేయంగా అందరి సహకారంతో పనిచేస్తానని స్పష్టం చేశారు. సొసైటీ ద్వారా రైతులకు అందాల్సిన సేవలను మరింత వేగవంతం చేస్తానని వెల్లడించారు.

# పలు అభివృద్ధి పనులకు భూమి పూజ

ముస్తాబాద్/ సెప్టెంబర్ 19 ప్రజా దివాస్



రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం వ్యవసాయ మార్కెట్ కమిటీ పోతుగల్ లో 28.50 లక్షల వ్యయంతో నిర్మించనున్న అభివృద్ధి పనులకు మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి రాణి నరసయ్య పాలకవర్గం ఆధ్వర్యంలో పనులకు భూమి పూజ చేశారు ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజ్జలరాజు జిల్లా నాయకులు పలువురు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# రాష్ట్ర స్థాయి పోటీలకు ఎన్నికైన నామాపూర్ విద్యార్థులు



ముస్తాబాద్/ సెప్టెంబర్ 19 ప్రజా దివాస్

జెడ్పీహెచ్ఎస్ నమాపూర్ పాఠశాలకు చెందిన విద్యార్థినులు చి. స్పందన ఎస్కే. ముస్కాన్ తెలంగాణ రాష్ట్ర స్థాయి 11వ తెలంగాణ స్టేట్ సబ్ జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ సాఫ్ట్‌బాల్ ఛాంపియన్‌షిప్ ఫర్ గర్ల్స్ -- 2026-27 పోటీల్లో పాల్గొని తమ క్రీడా ప్రతిభను ప్రదర్శించారు.ఈ రాష్ట్ర స్థాయి పోటీలు సెప్టెంబర్ 19 నుంచి 20, 2026 వరకు నిజామాబాద్ జిల్లా కమ్మర్‌పల్లి మినీ స్టేడియంలో క్రీడల పోటీలు నిర్వహించబడుతున్నాయి. వివిధ జిల్లాల నుంచి ప్రతిభావంతులైన క్రీడాకారిణులు ఈ పోటీల్లో పాల్గొంటున్నారు.జెడ్పీహెచ్ఎస్ నామాపూర్ విద్యార్థినులు రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో పాల్గొనడం పాఠశాలకు, తల్లిదండ్రులకు మరియు నామాపూర్ గ్రామానికి గర్వకారణమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు తెలిపారు.విద్యార్థినులను రాష్ట్ర స్థాయి పోటీలకు సిద్ధం చేసిన వ్యాయామ ఉపాధ్యాయులు కుంట శ్రీనివాస్ ను పాఠశాల సిబ్బంది అభినందించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించేలా పాఠశాలలో నిరంతరం ప్రోత్సాహం అందిస్తున్నట్లు తెలిపారు.జెడ్పీహెచ్ఎస్ నామాపూర్ విద్యార్థుల క్రీడా ప్రతిభకు మరో మైలు రాయిని సాధించడం అన్నారు

# స్కూల్ డెవెలప్ మెంట్ కమిటీ అధ్యక్షునిగా గజ్జెల ప్రశాంత్



వీర్నపల్లి సెప్టెంబర్ 19 ప్రజా దివాస్

వీర్నపల్లి మండలంలోని గర్జనపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షునిగా గజ్జెల ప్రశాంత్ ఎన్నికయ్యారు.శనివారం జరిగిన తల్లిదండ్రుల సమావేశంలో విద్యార్థుల తల్లిదండ్రులు ఏకగ్రీవంగా ప్రశాంత్ ను ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి భూక్యా గజన్ తెలిపారు.అంతకుముందు అధ్యక్షునిగా పని చేసిన ప్రస్తుత గ్రామ సర్పంచ్ రాకేష్ గౌడ్ మాట్లాడుతూ, ఎస్ డి సి అధ్యక్షునిగా విద్యార్థులకు నిస్వార్థంగా చేసిన సేవే తనకు సర్పంచ్ పదవి కట్టబెట్టిందని అన్నారు. పూర్వ విద్యార్థులే పాఠశాల అభివృద్ధి కోసం స్వచ్ఛందంగా పని చేయాలని పిలుపునిచ్చారు. తల్లిదండ్రులు అందరూ ఏకగ్రీవంగా స్కూల్ డెవెలప్ మెంట్ కమిటీని ఎన్నుకోగా, అధ్యక్షునిగా గజ్జెల ప్రశాంత్, ప్రధాన కార్యదర్శిగా దోమకొండ రాజేశ్వరి, ఉపాధ్యక్షులుగా మల్యాల సరిత, పోతుగంటి కవిత, కోశాధికారిగా గుంటుకు నరేందర్ ఎన్నికయ్యారు.వీరిచే ఎన్నికల అధికారి ప్రమాణ స్వీకారం చేయించిన అనంతరం పాఠశాల సిబ్బంది వీరిని ఘనంగా సన్మానించారు.అనంతరం గజ్జెల ప్రశాంత్ మాట్లాడుతూ, పూర్వ విద్యార్థిగా పాఠశాల సమస్యల పరిష్కారం కోసం నూతన కమిటీ సహకారంతో నిస్వార్థంగా పని చేస్తామని అన్నారు. వీరిని సర్పంచ్ రాకేష్ గౌడ్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ శ్రీమతి శ్రావణి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కులేరి ప్రేమ్ సాగర్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

# చంద్రగిరి అంగన్వాడీ కేంద్రంలో 'పోషణ అభియాన్': చిన్నారుల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యం

- పిల్లల ఎదుగుదలకు పౌష్టికాహారమే ముఖ్యం: సర్పంచ్ ముత్త సంజన మహేష్
- పోషకాహార లోపం లేని గ్రామంగా చంద్రగిరిని తీర్చిదిద్దుదాం: సర్పంచ్ పిలుపు
- అంగన్వాడీ సేవలను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలి: చంద్రగిరిలో సర్పంచ్ సంజన మహేష్

వేములవాడ / సెప్టెంబర్ 19 ప్రజాదివాస్

పిల్లల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు, వారి శారీరక మరియు మానసిక వికాసానికి సమతుల్య పౌష్టికాహారం ఎంతో అవసరమని వేములవాడ అర్బన్ మండలం చంద్రగిరి గ్రామ సర్పంచ్ ముత్త సంజన మహేష్ అన్నారు. మండల పరిధిలోని తెట్టెకుంట అంగన్వాడీ కేంద్రంలో శనివారం నిర్వహించిన 'పోషణ అభియాన్' కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ప్రతి చిన్నారికి సరైన పోషకాహారం అందించడం, వారి ఆరోగ్యాన్ని పరిరక్షించడం తల్లిదండ్రులతో పాటు సమాజంలో ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సేవలు, పౌష్టికాహారాన్ని తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని వారి ఆహార అలవాట్లపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. గ్రామాల్లో పోషకాహార లోపాన్ని



నివారించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని వెల్లడించారు. కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది, చిన్నారులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కోనరావుపేట సొసైటీ డైరెక్టర్లుగా ముగ్గురు ఏకగ్రీవ ఎన్నిక....







వీర్నపల్లి సెప్టెంబర్ 19 ప్రజాదివాస్

కోనరావుపేట వ్యవసాయ సహకార సంఘం (గ్రాూజూ) డైరెక్టర్లుగా వీర్నపల్లి మండలానికి చెందిన ముగ్గురు శనివారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.మనువాడ భూమయ్య (గర్జనపల్లి) భూక్యా ప్రకాష్ నాయక్ (శాంతినగర్),నూనావత్ శంకర్ నాయక్ (సీతారాం నాయక్ తండా) ఈ సందర్భంగా నూతన డైరెక్టర్లు మాట్లాడుతూ.. రైతుల సంక్షేమం, వ్యవసాయ అభివృద్ధికి నిస్వార్థంగా కృషి చేస్తామని తెలిపారు.

ఏకగ్రీవంగా ఎన్నికైన డైరెక్టర్లకు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# కోనరావుపేట సహకార సంఘం చైర్మన్‌గా చేపూరి గంగాధర్ నియామకం

- కోనరావుపేట సొసైటీ నూతన పాలకవర్గం ఏర్పాటు.. చైర్మన్‌గా గంగాధర్
- రైతుల సంక్షేమానికి కృషి చేస్తాం: కోనరావుపేట సింగిల్ విండో చైర్మన్ చేపూరి గంగాధర్

కొనరావుపేట మండలం / సెప్టెంబర్ 19 ప్రజాదివాస్

కోనరావుపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (సింగిల్ విండో) నూతన కమిటీని నియమించారు. సొసైటీ చైర్మన్‌గా చేపూరి గంగాధర్‌ను ఎన్నుకోగా, మరో 12 మందిని పాలకవర్గ సభ్యులుగా నియమించారు. దీంతో మొత్తం 13 మంది సభ్యులతో నూతన కమిటీ అధికారికంగా ఏర్పాటైంది. సొసైటీ సభ్యులుగా మనువాడ భూమయ్య, కులేరు సత్తవ్వ, నునవత్ శంకర్, ముదాం సత్తయ్య, కర్రే శంకరయ్య, మోతే రాంరెడ్డి, నాలుక సత్యం, రావులపల్లి మహిపాల్‌రెడ్డి, గుమ్మడి అమృతరావు, తాళ్లపల్లి రాజయ్య, భూక్యా ప్రకాష్, నేవూరి పుష్పలత నియమితులయ్యారు. నూతనంగా ఎన్నికైన చైర్మన్ మరియు సభ్యులకు స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, రైతులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్ చేపూరి గంగాధర్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన ప్రజాప్రతినిధులకు, రైతులకు కృతజ్ఞతలు తెలిపారు. మండల పరిధిలోని రైతులకు సహకార సంఘం ద్వారా అందించే రుణాలు, ఎరువులు, విత్తనాలు సకాలంలో అందేలా



చూస్తానని, సొసైటీ అభివృద్ధికి అందరి సహకారంతో ముందుకు సాగుతానని వెల్లడించారు.

# సర్' ప్రక్రియ విజయవంతానికి అందరూ సహకరించాలి: ఆర్డీఓ కె.ఎస్.బి.కుమారి

- అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి: వేములవాడ ఆర్డీఓ
- ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై అఖిలపక్ష నేతల సమావేశం
- అక్టోబర్ 7 వరకు ఓటరు నమోదు, సవరణలకు అవకాశం: ఆర్డీఓ కె.ఎస్.బి.కుమారి

వేములవాడ / సెప్టెంబర్ 19 ప్రజాదివాస్

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియ సంపూర్ణంగా విజయవంతం అయ్యేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా కృషి చేయాలని వేములవాడ ఆర్డీఓ కె.ఎస్.బి.కుమారి పిలుపునిచ్చారు. శనివారం సాయంత్రం ఆర్డీఓ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల అఖిలపక్ష నేతలతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ.. కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించిన 'సర్' షెడ్యూల్‌ను ఓటర్లు పరిశీలించి, దాని ప్రకారమే ఓటు నమోదు చేసుకోవాలని కోరారు. వేములవాడ నియోజకవర్గంలోని 262 పోలింగ్ కేంద్రాల పరిధిలో ప్రభుత్వ పరంగా బిఎల్వోలు, వివిధ రాజకీయ పార్టీల తరఫున బిఎల్ఏలు పనిచేస్తున్నారని తెలిపారు. ఓటర్లకు ఏదేని సందేహాలు లేదా సమాచారం అవసరమైతే సంబంధిత పోలింగ్ కేంద్రం బీఎల్వో, బీఎల్ఏలను సంప్రదించాలన్నారు.ఓటరు జాబితాలో చేర్పులు, మార్పులు, సవరణలు, తొలగింపులు మరియు నూతన ఓటరు నమోదు కోసం అవసరమైన ఫారం-6, 7, 8లను ఉపయోగించుకోవాలని సూచించారు. కొత్తగా ఓటు నమోదు మరియు సవరణలకు అక్టోబర్ 7 ఆఖరి తేదీ అని, అంతిమ ఓటరు జాబితా (ఫైనల్ పబ్లికేషన్)ను నవంబర్ 9న విడుదల చేయనున్నట్లు ఆర్డీఓ స్పష్టం చేశారు. నిర్దేశించిన తేదీల్లో కేటాయించిన పోలింగ్ కేంద్రాల వద్ద విచారణకు తగిన గుర్తింపు



పత్రాలతో హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు వి.నిత్యానందరావు, బిఆర్ఎస్ నాయకులు పొలాస నరేందర్, టిడిపి నాయకులు చింతలకోటి రామస్వామి గౌడ్, ఎన్నికల విభాగం సీనియర్ అసిస్టెంట్ శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా దివాస్
తెలుగు దినపత్రిక


# రెడ్ క్రాస్ పాలకమండలి ఎన్నికల నోటిఫికేషన్ విడుదల

**- పారదర్శకంగా, రహస్య బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలు..**
**-స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి**

ప్రజాదివాస్
కామారెడ్డి జిల్లా భారత రెడ్ క్రాస్ సొసైటీ (ఐ.ఆర్.సి.ఎస్.) పాలకమండలిలోని 15 స్థానాల భర్తీకి నిర్వహించనున్న ఎన్నికలకు సంబంధించి ఎన్నికల నోటిఫికేషన్‌ను ఎన్నికల పరిశీలకులు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి, ఎన్నికల అధికారి, సహకార శాఖ సహాయ రిజిస్ట్రార్ టి. ప్రశాంత్ రెడ్డి శనివారం విడుదల చేశారు.జిల్లా కలెక్టర్, రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షుల ఆదేశాల మేరకు (ఆర్.సి.) ఈ.ఎల్.ఈ./ఐ.ఆర్.సి.ఎస్./ఎలక్షన్స్-2026 ద్వారా నోటిఫికేషన్ జారీ చేసినట్లు అధికారులు తెలిపారు. ఎన్నికల ప్రక్రియను పూర్తిగా రహస్య బ్యాలెట్ పద్ధతిలో, పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించనున్నట్లు అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి పేర్కొన్నారు.ఎన్నికల షెడ్యూల్ స్థానిక తహశీల్దార్ కార్యాలయాలు లేదా మండల పరిషత్ కార్యాలయాల నుంచి నామినేషన్ ఫారాలను పొందవచ్చు. సెప్టెంబర్ 24న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు కామారెడ్డి ×ఖూజ కలెక్టరేట్‌లోని గది నంబర్ 02లో నామినేషన్లను స్వీకరిస్తారు. సెప్టెంబర్ 25న నామినేషన్ల పరిశీలన చేపట్టి అర్హత పొందిన అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తారు.సెప్టెంబర్ 26న మధ్యాహ్నం 1 గంట వరకు నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం ఉంటుంది. అదే రోజు మధ్యాహ్నం 3 గంటల తర్వాత తుది అభ్యర్థుల జాబితాను ప్రకటించి, ఎన్నికల గుర్తులను కేటాయిస్తారు.అక్టోబర్ 4న ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు కామారెడ్డి పట్టణంలోని జెడ్పీహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాలలో పోలింగ్ నిర్వహించనున్నారు. అదే రోజు సాయంత్రం 4 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటిస్తారు.అభ్యర్థులకు నిబంధనలు ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు క్రిమినల్ నేరాలకు పాల్పడి ఉండకూడదని, క్రిమినల్ రికార్డు



లేనివారై ఉండాలని అధికారులు తెలిపారు. అభ్యర్థులు ఫారమ్-××ను పూర్తిగా నింపి రూ.10,000 నాన్-రిఫండబుల్ రుసుము చెల్లించాలి. అర్హులైన ఓటర్ల జాబితాలో ఉన్న ప్రతిపాదకుడు, బలపరిచే వ్యక్తి సంతకాలతో నామినేషన్ దరఖాస్తును సమర్పించాల్సి ఉంటుంది.ఓటర్లు పోలింగ్ రోజున తప్పనిసరిగా ఫోటో గుర్తింపు కార్డును వెంట తీసుకురావాలని అధికారులు సూచించారు. ఎన్నికలకు సంబంధించిన పూర్తి వివరాలు, నిబంధనలు, సందేహాల నివృత్తి కోసం ఎన్నికల అధికారి 9989487624 నంబరులో సంప్రదించవచ్చని తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి..

ప్రజాదివాస్
రోడ్డు దాటుతున్న సైకిలిస్టును వేగంగా వచ్చిన కారు ఢీకొనడంతో తీవ్ర గాయాలై మృతి చెందిన ఘటన నిజాంపేట మండల కేంద్రంలో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నిజాంపేటకు చెందిన నాలం రాజగౌడ్ (71) శుక్రవారం రాత్రి సుమారు 8:30 గంటల సమయంలో



తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఎదురుగా ఉన్న యూటర్న్ వద్ద సైకిల్‌పై రోడ్డు దాటుతున్నాడు. అదే సమయంలో రామాయంపేట వైపు నుంచి సిద్దిపేట వైపు వెళ్తున్న స్విఫ్ట్ కారు (టీఎస్-27-9338) అతివేగంగా, అజాగ్రత్తగా వచ్చి రాజగౌడ్‌ను ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో రాజగౌడ్‌కు తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు వెంటనే సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతుడి భార్య లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై శ్రీనివాస్ తెలిపారు.

# రాంపూర్ ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశం..

ప్రజాదివాస్
మెదక్ జిల్లా నిజాంపేట మండలం రాంపూర్ ఉన్నత పాఠశాలలో మూడో శనివారం సందర్భంగా తల్లిదండ్రులు--ఉపాధ్యాయుల సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల విద్యా ప్రగతి, అభ్యసన స్థాయి, హాజరు, ప్రవర్తన, భవిష్యత్ వికాసం తదితర అంశాలపై తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు చర్చించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మా రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి అభ్యున్నతికి తల్లిదండ్రుల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమన్నారు. 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించి ఫార్మేటివ్ అసెస్‌మెంట్--1 హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులను విద్యార్థులకు అందజేసినట్లు తెలిపారు. విద్యార్థుల సర్వతోముఖ అభివృద్ధికి అవసరమైన ప్రణాళికలను తల్లిదండ్రుల సమక్షంలో రూపొందించినట్లు పేర్కొన్నారు.తరచుగా పాఠశాలకు గైర్హాజరవుతున్న విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేకంగా చర్చించి, పిల్లలు



క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యఅతిథిగా హాజరైన సర్పంచ్ ప్రవీణ్ కుమార్ సూచించారు. విద్యార్థుల హాజరు శాతం పెంపు, అభ్యసనలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించడం, వారి అభ్యసన లోపాలను అధిగమించేందుకు అవసరమైన చర్యలు చేపట్టడం వంటి అంశాలపై సమావేశంలో చర్చించారు.అలాగే పాఠశాల అభివృద్ధి కార్యక్రమాల్లో తల్లిదండ్రుల భాగస్వామ్యాన్ని మరింత పెంపొందించి, పాఠశాల-తల్లిదండ్రుల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేయడం ద్వారా విద్యార్థుల అభ్యసన ఫలితాలను మెరుగుపర్చాలని నిర్ణయించారు.ఘనంగా ఆహారోత్సవంపోషకాహార మాసోత్సవంలో భాగంగా పాఠశాలలో ఆహారోత్సవాన్ని నిర్వహించారు. సమతుల ఆహారం ప్రాధాన్యత, పోషక విలువలు, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. వివిధ రకాల పోషకాహార పదార్థాలను ప్రదర్శించి, సమతుల ఆహారం తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ యాదమ్మ, పంచాయతీ కార్యదర్శి చంద్రహాస్, వార్డు సభ్యులు సతీష్, శిరీష, మెహరూన్, సయ్యద్, ఉపాధ్యాయులు ఈశ్వరయ్య, అర్జున్, సుకన్య, నరేష్, చంద్రకాంత్, కుమారస్వామి, విద్యార్థుల తల్లిదండ్రులు శంకర్, యాదగిరి, సత్యనారాయణ, యాదగౌడ్, శోభ, లత, బాలలక్ష్మి, రాజేశ్వరి, హమీద, కళ్యాణి, ప్రత్యూష, స్రవంతి, హేమలత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలి..

ప్రజాదివాస్




కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండల కేంద్రంలో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న కొన్ని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ (ఏ.ఐ.ఎస్.బి.)నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం బాన్సువాడ ఎం.ఈ.ఓ. కార్యాలయంలో సిబ్బంది బానుప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. (ఏ.ఐ.ఎస్.బి.)ఉమ్మడి నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు బైరాపూర్ రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో నాయకులు ఎం.ఈ.ఓ. కార్యాలయానికి చేరుకుని ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. పాఠశాలల్లో ప్రభుత్వ నిబంధనలు అమలయ్యేలా అధికారులు పర్యవేక్షించాలని కోరారు.విద్యార్థుల విద్యా హక్కులకు భంగం కలగకుండా, పాఠశాలల నిర్వహణలో నిబంధనలు పాటించేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. నిబంధనలు ఉల్లంఘిస్తున్న పాఠశాలలపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో (ఏ.ఐ.ఎస్.బి.) నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# హిందీ భాషా మాధుర్యాన్ని అందరికీ పంచాలి..

**-జిల్లా విద్యాశాఖ అధికారి మల్లికార్జున్**

ప్రజాదివాస్
హిందీ భాష మాధుర్యాన్ని సమాజంలోని ప్రతి ఒక్కరికీ చేరవేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని జిల్లా విద్యాశాఖ అధికారి మల్లికార్జున్ అన్నారు. హిందీ ఫోరం కామారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో స్థానిక వరలక్ష్మి గార్డెన్స్‌లో హిందీ దివస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మల్లికార్జున్ మాట్లాడుతూ దేశంలో అత్యధికంగా మాట్లాడే భాషల్లో హిందీకి ప్రత్యేక స్థానం ఉందన్నారు. హిందీ జనసంపర్క భాషగా విశేష ప్రాధాన్యం పొందడంతో పాటు గొప్ప సాహిత్య సంపదను కలిగి ఉందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ హిందీ భాషను ఆదరించి, అభ్యసించాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో విశిష్ట అతిథిగా పాల్గొన్న శాతవాహన విశ్వవిద్యాలయం అధ్యాపకులు ప్రొఫెసర్ వాసాల వరప్రసాద్ మాట్లాడుతూ హిందీ భాషా మాధుర్యాన్ని ప్రజలకు పరిచయం చేయాల్సిన అవసరం ఉందన్నారు. హిందీ సాహిత్యంలోని విలువలు, వైభవాన్ని వివరించారు.
ఈ సందర్భంగా బిబిపేట ఉన్నత పాఠశాల హిందీ ఉపాధ్యాయులు నర్సింలు పదో తరగతి విద్యార్థుల కోసం రూపొందించిన 'హిందీ అభ్యాస దీపిక' స్టడీ మెటీరియల్‌ను జిల్లా విద్యాశాఖ అధికారి మల్లికార్జున్ ఆవిష్కరించారు.హిందీ దివస్ వేడుకల్లో భాగంగా వివిధ పాఠశాలల విద్యార్థులు హిందీ పాటలు, నృత్యాలు, నాటికలు, దేశభక్తి గేయాలతో ఆకట్టుకునే సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. హిందీ భాష ఔన్నత్యం, భారతీయ సంస్కృతిని ప్రతిబింబించేలా సాగిన కార్యక్రమాలు సభికులను అలరించాయి. అలాగే చిత్రలేఖనం, వ్యాసరచన పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన సీనియర్ హిందీ పండితులను ఘనంగా సన్మానించారు. జిల్లా విద్యాశాఖ అధికారులు బలరాం, నీలం లింగం, వేణు శర్మ మాట్లాడుతూ హిందీ ఫోరం ఆధ్వర్యంలో హిందీ దివస్‌ను ఘనంగా




నిర్వహించడం అభినందనీయమన్నారు.కార్యక్రమంలో జిల్లా హిందీ ఫోరం అధ్యక్షులు ఇంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి సహేందర్ నాథ్, కోశాధికారి విక్రమ్ కుమార్, ముఖ్య సలహాదారులు నార్ల అరుణ్ కుమార్, చింతల లింగం, గఫూర్ శిక్షక్, బి.ఎన్. గిరి, గజెల్లి రమేష్, వంశీధర్, పంచశీల, నరసింహులు, లక్ష్మణ్, సుదర్శన్, శ్యాం కుమార్‌తో పాటు హిందీ పండితులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బాన్సువాడకు హెడ్ పోస్టాఫీస్ మంజూరు చేయాలి..

**-కేంద్ర మంత్రికి వినతిపత్రం**

ప్రజాదివాస్
కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణానికి హెడ్ పోస్టాఫీస్ మంజూరు చేయాలని కోరుతూ బాన్సువాడ నియోజకవర్గ బీజేపీ నాయకులు, ఎన్ఆర్ఐ కోనేరు శశాంక్ కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్, పోస్టల్ శాఖ మంత్రి చంద్రశేఖర్ పెమ్మసానిని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు.



ఈ సందర్భంగా బాన్సువాడ నియోజకవర్గ ప్రజలకు మెరుగైన తపాలా సేవలు అందించేందుకు పట్టణంలో హెడ్ పోస్టాఫీస్ ఏర్పాటు చేయాల్సిన అవసరాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుతం బాన్సువాడలో తపాలా సేవలను వినియోగించే ప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందులను వివరించి, హెడ్ పోస్టాఫీస్ మంజూరు చేయాలని కోరారు.వినతిపత్రాన్ని స్వీకరించిన కేంద్ర మంత్రి చంద్రశేఖర్ పెమ్మసాని సానుకూలంగా స్పందిస్తూ, బాన్సువాడకు హెడ్ పోస్టాఫీస్ మంజూరుకు అవసరమైన చర్యలు తీసుకునేలా కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు కోనేరు శశాంక్ తెలిపారు.

# హైదరాబాద్, తిరుపతికి నూతన బస్సు సర్వీసులు.

ప్రజాదివాస్
- మణుగూరు ప్రయాణికుల సౌకర్యార్థం మణుగూరు ఆర్టీసీ డిపో నుంచి హైదరాబాద్ బిహెచ్ఈఎల్‌కు ప్రతిరోజూ రాత్రి 7, 8, 9 గంటలకు మూడు సర్వీసులు అందుబాటులో ఉంటాయని డిపో మేనేజర్ కె. శ్యాంసుందర్ తెలిపారు.- అలాగే భక్తుల సౌకర్యార్థం ప్రతిరోజూ మధ్యాహ్నం 3 గంటలకు మణుగూరు నుంచి తిరుపతికి బస్సు నడుస్తుందని తెలిపారు. ప్రజలు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



# ఆలూర్ గంగారెడ్డి వర్ధంతి. క్యాన్సర్ బాధితుడికి ఏ జి ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

- ఏ జి ఆర్ ఫౌండేషన్ తరపున ప్రతి ఒక్కరికి సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు



ప్రజాదివాస్
ఆలూర్ గంగారెడ్డి నాల్గవ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన కుమార్తె విజయభారతి శనివారం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.ఇందులో భాగంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న ఒంటెద్దుల శేఖర్ ను ఆమె స్వయంగా పరామర్శించారు. శేఖర్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న అనంతరం,ఆయన వైద్య ఖర్చుల నిమిత్తం ఏజిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా విజయభారతి మాట్లాడుతూ.. క్యాన్సర్ వ్యాధిని చూసి అధైర్యపడకూడదని,సరైన వైద్యం, మానసిక ధైర్యంతో దీనిని జయించవచ్చని శేఖర్ కు ధైర్యం చెప్పారు. నేటి కాలంలో ఇలాంటి ఆరోగ్య సమస్యలు ఎవరికైనా రావచ్చని, ఎలాంటి పరిస్థితుల్లోనూ మనోధైర్యాన్ని కోల్పోవద్దని అభయం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు, ముఖ్య నేతలు మరియు గ్రామ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# గౌతమ్‌పూర్‌లో సర్ సమగ్ర ఓటర్ల జాబితా సవరణ

- తప్పుడు సమాచారమిస్తే జైలు శిక్ష
- చుంచుపల్లి తహసీల్దార్ నాగరాజు హెచ్చరిక

ప్రజాదివాస్
చుంచుపల్లి మండలం గౌతమ్‌పూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం సర్ ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చుంచుపల్లి మండల రెవెన్యూ అధికారి (తహసీల్దార్) నాగరాజు, బూత్ స్థాయి అధికారులు ఆర్ ఐ రాములు బిఎల్ఓలు పద్మ రాజేశ్వరి మస్తాన్ పాల్గొని గ్రామస్తులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ఓటర్ల జాబితా నమోదు, మార్పులు, చేర్పుల ప్రక్రియలలో ప్రజలందరూ సరైన వివరాలు మాత్రమే అందించాలని కోరారు. విధుల్లో ఉన్న అధికారులకు అసత్య వివరాలు ఇస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.భారతీయ నాగరిక సురక్ష సంహిత సెక్షన్ 217 ప్రకారం ప్రభుత్వ ఉద్యోగులకు లేదా అధికారులకు తప్పుడు



సమాచారం అందించడం క్రిమినల్ నేరమని, దీనికి జైలు శిక్ష విధించబడుతుందని స్పష్టం చేశారు.ప్రజా ప్రాతినిధ్య చట్టం-1950 (సెక్షన్ 31) ప్రకారం ఓటర్ల జాబితా తయారీ, సవరణ, సరిదిద్దడం, పేరు చేర్చడం లేదా తొలగించడాలకు సంబంధించి ఎలాంటి అసత్య ప్రకటనలు చేసినా జైలు శిక్ష లేదా జరిమానా, లేదా రెండూ విధించబడతాయని హెచ్చరించారు.జతపరచాల్సిన ధ్రువీకరణ పత్రాల జాబితా దరఖాస్తుదారులు తమ స్వయం ధృవీకరణ (సెల్ఫ్ అటెస్టెడ్) ప్రతులతో పాటు, అవసరమైన చోట తల్లిదండ్రుల ధృవీకరణ పత్రాల నకళ్లను జత చేయాల్సి ఉంటుందని తెలిపారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లేదా ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగి గుర్తింపు కార్డు లేదా పింఛను ఉత్తర్వు.జూలై 1, 1987 కంటే ముందు ప్రభుత్వం, స్థానిక సంస్థలు, బ్యాంకులు, తపాశా కార్యాలయం, భారతీయ జీవిత బీమా సంస్థలు జారీ చేసిన గుర్తింపు పత్రాలు.సమర్థ అధికారిచే జారీ చేయబడిన జనన ధ్రువీకరణ పత్రం.పాస్‌పోర్ట్.గుర్తింపు పొందిన బోర్డులు లేదా విశ్వవిద్యాలయాలు జారీ చేసిన పదవ తరగతి/విద్యార్హత ధ్రువీకరణ పత్రం.సంబంధిత ప్రభుత్వ అధికారి జారీ చేసిన శాశ్వత నివాస ధ్రువీకరణ పత్రం.అటవీ హక్కుల ధ్రువీకరణ పత్రం.అధికార యంత్రాంగం జారీ చేసిన బీసీ/ఎస్సీ/ఎస్టీ కుల ధ్రువీకరణ పత్రాలు.జాతీయ పౌర పట్టిక నమోదు ప్రతులు (అందుబాటులో ఉన్న చోట).స్థానిక అధికారులు తయారు చేసిన కుటుంబ రిజిస్టర్ (కుటుంబ నమోదు పుస్తకం).ప్రభుత్వం కేటాయించిన భూమి లేదా ఇంటి కేటాయింపు పత్రం.ఆధార్ సమర్పణకు సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం జారీ చేసిన ప్రత్యేక ఆదేశాలు/మార్గదర్శకాలు వర్తిస్తాయి..ఈ కార్యక్రమంలో స్థానిక బూత్ స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శి, విఆర్వో, గ్రామ ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

# భూభారతి రీ-సర్వేపై గ్రామస్థులకు అవగాహన కల్పించిన, కలెక్టర్ డాక్టర్ సత్య శారద

ప్రజాదివాస్
నల్లబెల్లి మండలం అర్షనపల్లి గ్రామంలో భూభారతి రీ-సర్వేపై నిర్వహించిన గ్రామ సభలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొన్నారు.ఈ సందర్భంగా



భూభారతి రీ-సర్వే ప్రక్రియ, భూ వివరాల నమోదు, సర్వే సమయంలో భూ యజమానులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రీ-సర్వే ద్వారా కలిగే ప్రయోజనాలపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు.రీ-సర్వే ప్రక్రియలో గ్రామస్థులు సహకరించాలని, తమ భూములకు సంబంధించిన వివరాలను పరిశీలించుకోవాలని కలెక్టర్ సూచించారు.భూ వివరాల్లో ఏవైనా తేడాలు, అభ్యంతరాలు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. గ్రామ సభలో నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, ఏడి సర్వే మరియు రికార్డ్స్ అధికారి శ్రీనివాసులు, నల్లబెల్లి తహసిల్దార్ కృష్ణా ,ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# చిన్న వయసులో పెద్ద కళ..

-తబలాపై అదరగొడుతున్న కామారెడ్డి బాలుడు

ప్రజాదివాస్
చిన్న వయసులోనే తబలా వాయిద్యంలో అద్భుత ప్రతిభ కనబరుస్తూ కామారెడ్డి పట్టణానికి చెందిన ఏడో తరగతి బాలుడు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాడు. పట్టణంలోని అయ్యప్పనగర్‌కు చెందిన పిండే సాయిరాం పరమేశ్వర్ చిన్నతనం నుంచే తబలా వాయిద్యంపై ఆసక్తి పెంచుకుని, నిరంతర సాధనతో మంచి ప్రతిభను కనబరుస్తున్నాడు.నిరుపేద కుటుంబానికి చెందిన సాయిరాం తండ్రి ఆటో డ్రైవర్‌గా పనిచేస్తుండగా, తల్లి పిండే స్వప్న బీడీలు చుడుతూ కుటుంబానికి అండగా నిలుస్తున్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ తమ కుమారుడిలోని కళను గుర్తించిన తల్లిదండ్రులు అతడిని ప్రోత్సహిస్తూ ముందుకు తీసుకెళుతున్నారు.సాయిరాం తబలాపై పలికించే తాళం, లయ ఆకట్టుకునేలా ఉంటుందని స్థానికులు చెబుతున్నారు. కామారెడ్డి పట్టణంలోని ఆలయాల్లో జరిగే పూజలు, భజన కార్యక్రమాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో తబలా వాయిస్తూ తన ప్రతిభను ప్రదర్శిస్తున్నాడు. చిన్న వయసులోనే తబలాపై మంచి పట్టు సాధించడం పలువురిని ఆశ్చర్యానికి గురిచేస్తోంది.తండ్రి ఆటో నడుపుతూ, తల్లి బీడీలు చుడుతూ కుటుంబాన్ని పోషిస్తున్న పరిస్థితుల్లోనూ కుమారుడి కళాభివృద్ధికి వారు అందిస్తున్న ప్రోత్సాహం అభినందనీయం.



సాధారణ కుటుంబం నుంచి వచ్చిన సాయిరాం అసాధారణ ప్రతిభతో ముందుకు సాగుతుండటంపై అయ్యప్పనగర్ వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.తబలా వాయిద్యంలో మరింత శిక్షణ పొంది భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించి కామారెడ్డి జిల్లాకు పేరు తీసుకురావాలని స్థానికులు ఆకాంక్షిస్తున్నారు.

# న్యాయం చేయాలంటూ బీర్కూర్ వాసి ఆవేదన.

ప్రజాదివాస్
కామారెడ్డి జిల్లా బీర్కూర్ గ్రామపంచాయతీ పరిధిలో తన సొంత ఖాళీ స్థలానికి ఓనర్ కం సర్టిఫికెట్ జారీ చేయాలని కోరుతూ గత ఆరు నెలలుగా గ్రామపంచాయతీ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా సమస్య పరిష్కారం కాలేదని బీర్కూర్ గ్రామానికి చెందిన కోరి కృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు.తనకు సంబంధించిన ఖాళీ స్థలానికి ఓనర్ కం సర్టిఫికెట్ కోసం గ్రామ సెక్రటరీని సంప్రదించగా తొలుత కన్వేయన్స్ డీడ్, అనంతరం బ్లూ ప్రింట్, సర్వేయర్ రిపోర్టు తీసుకురావాలని సూచించారని తెలిపారు. అధికారులు కోరిన పత్రాలను సమర్పించిన అనంతరం కోర్టు నుంచి నోటీసు వచ్చిందని చెప్పడంతో సమస్య మరింత క్లిష్టంగా



మారిందన్నారు. అయితే ఆ నోటీసు సుమారు రెండేళ్ల క్రితమే వచ్చినదని, దానికి తనకు సంబంధం లేదని అధికారులకు వివరించినట్లు పేర్కొన్నారు.గ్రామపంచాయతీలో ఓనర్ కం సర్టిఫికెట్లు, ఇంటి నంబర్లు జారీ చేసే విషయంలో అందరికీ ఒకే విధమైన నిబంధనలు, ప్రక్రియలు అమలు చేయాలని కృష్ణ కోరారు. కొందరికి నిబంధనలకు అనుగుణంగా పత్రాలు లేకపోయినా ఇంటి నంబర్లు జారీ చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయని, దీనిపై ప్రశ్నిస్తే తమ దృష్టికి రాలేదని అధికారులు సమాధానం ఇస్తున్నారని ఆయన ఆరోపించారు.తనకు న్యాయం జరిగేలా అధికారులు సమస్యను పరిశీలించి, నిబంధనల ప్రకారం ఓనర్ కం సర్టిఫికెట్ జారీ చేయాలని కృష్ణ కోరారు. సమస్య పరిష్కారం కాకపోతే తన వద్ద ఉన్న సంబంధిత పత్రాలు, ఆధారాలను ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తానని తెలిపారు.

# రామవరం లో డిజిటల్ క్రాప్ సర్వే



ప్రజాదివాస్
అక్కన్నపేట: మండలంలోని రామవరం గ్రామంలో డిజిటల్ క్రాప్ సర్వే నిర్వహిస్తున్నట్లు వ్యవసాయ అధికారులు తెలిపారు. రైతులు తమ భూముల్లో వేసిన పంటల వివరాలను డిజిటల్ విధానంలో నమోదు చేస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ సర్వే ఆధారంగానే రైతులకు కనీస మద్దతు ధరకు పంట అమ్ముకునే అవకాశం, ఎరువులు, విత్తనాల సరఫరా ఉంటుందని తెలిపారు. కావున సర్వేయర్లు పొలాల వద్దకు వచ్చినప్పుడు రైతులు సాగు చేస్తున్న పంట రకాలను సరిగ్గా తెలిపి సహకరించాలని కోరారు.సన్నరకం వరి వేసిన రైతులు డీలర్ వద్ద విత్తనం తీసుకున్న రశీదును తప్పనిసరిగా తీసుకొని ఆన్లైన్ చెపించుకోవలసిందిగా మరియు, లోకల్ సీడ్ వేసిన వారు ాజూ(ఏ ఈ ఓ) వద్ద ఆన్‌లైన్ చేయించుకోవాలని, అప్పుడే ప్రభుత్వం అందించే బోనస్ వర్తిస్తుందని అధికారులు స్పష్టం చేశారు.

# ఐస్టా-2026 జాతీయస్థాయి టెన్నిస్ క్రీడలు పాల్వంచలో నిర్వహించడం హర్షణీయం

- పాల్వంచ సొసైటీ ఛైర్మన్, డిసిఎంఎస్ మాజీ ఛైర్మన్ కొత్వాల




ప్రజాదివాస్
జాతీయస్థాయి టెన్నిస్ క్రీడాకారులతో పరిచయ కార్యక్రమం లో కొత్వాల ఆల్ ఇండియా టెన్నిస్ టోర్నమెంట్‌ను పాల్వంచ పట్టణంలో నిర్వహించడం హర్షణీయమని పాల్వంచ సొసైటీ ఛైర్మన్, డిసిఎంఎస్ మాజీ ఛైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ పట్టణ 8వ డివిజన్ శ్రీనివాసకాలనిలో శ్యామలా గోపాలన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాతీయస్థాయి పోటీలు ప్రారంభమయ్యాయి. రెండవరోజు పోటీల సందర్భంగా శనివారం కొత్వాల పాల్గొని క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన క్రీడాకారులతో కలిసి టెన్నిస్ క్రీడను తిలకించారు.ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ జాతీయస్థాయి లో టెన్నిస్ క్రీడలు పాల్వంచలో నిర్వహించడం గర్వకారణమన్నారు. ఈ టోర్నమెంట్లో 80-85 సంవత్సరాల వయస్సు మీరినవారు కూడా పోటీల్లో ఉత్సాహంగా పాల్గొనడం విశేషమన్నారు. క్రీడాకారులు ప్రతిభ కనపరిచి పాల్వంచకు మంచి పేరు తీసుకురావాలని కొత్వాలఅన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు వై. వెంకటేశ్వర్లు, యర్రంశెట్టి ముత్తయ్య, కొండం వెంకన్నగౌడ్, కందుకూరి రాము, బూసి శ్రీను, వాసు, అజిత్. తదితరులు పాల్గొన్నారు.

# గిన్నిస్ వరల్డ్ రికార్డ్ అచీవర్ అబ్దుల్ నుమాన్‌కు ఘన సన్మానం



ప్రజాదివాస్
పాల్వంచకు, తెలంగాణకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్ష
పాల్వంచ: గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ అచీవర్ అబ్దుల్ నుమాన్ను జమాత్-ఇ-ఇస్లామీ హింద్ ఉమెన్స్ వింగ్ పాల్వంచ యూనిట్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అబ్దుల్ నుమాన్‌కు పూలదండలు, శాలువాలతో సత్కరించి అభినందనలు, ఆశీస్సులు అందజేశారు.కార్యక్రమానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అర్బన్ ప్రెసిడెంట్ షహనాజ్, జిల్లా రూరల్ ప్రెసిడెంట్ సఫుర సుమయ్య, జే ఐ హెచ్ పాల్వంచ యూనిట్ ప్రెసిడెంట్ ఫహిమీద బేగం, జే ఐ హెచ్ పాల్వంచ ఖాతూన్ నజ్మా ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జే ఐ హెచ్ పాల్వంచ యూనిట్ సభ్యులు పర్వీన్, నస్రిన్, సమీనా, రాబియాతో పాటు అబ్దుల్ నుమాన్ తల్లి ఆయేషా ఫిర్దోస్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, చిన్న వయసులోనే అబ్దుల్ నుమాన్ గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించడం పాల్వంచ ప్రజలకు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు గర్వకారణమని అన్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కరాటేలో, రాష్ట్ర స్థాయిలో బాక్సింగ్‌లో ప్రతిభను కనబరుస్తూ విజయాలు సాధించడం అభినందనీయమని పేర్కొన్నారు.అబ్దుల్ నుమాన్ భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించి, పాల్వంచతో పాటు తెలంగాణ రాష్ట్రానికి దేశ, విదేశాల్లో మరింత మంచి పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.

# జర్నలిస్టు చుక్క గంగారెడ్డి విజ్ఞప్తికి జిల్లా యంత్రాంగం స్పందన

- ప్రత్యేక సర్క్యులర్ జారీ చేసిన డిపివో
- గ్రామపంచాయతీ సమావేశ సభల్లో జర్నలిస్టులను అనుమతించాలని ఆదేశాలు
- జి. పి. సమావేశాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఉత్తర్వులు
- హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపిన గంగారెడ్డి ( ఉద్యమకారుడు )






ప్రజాదివాస్
తెలంగాణ జన సమితి జగిత్యాల జిల్లా అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్ట్, సామాజిక హక్కుల కార్యకర్త చుక్క గంగారెడ్డి ఈనెల 7న జగిత్యాల జిల్లా కలెక్టర్ ప్రజావాణిలో సమర్పించిన విజ్ఞాపనపై జిల్లా అధికార యంత్రాంగం స్పందించింది. జిల్లా కలెక్టర్ సూచనల మేరకు జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయం నుంచి సెప్టెంబర్ 15న ప్రత్యేక సర్క్యులర్ జారీ చేసిన సంగతి ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. జగిత్యాల జిల్లాలోని ముగ్గురు డివిజనల్ పంచాయతీ అధికారులకు, 20 మంది మండల పంచాయతీ అధికారులకు, 385 గ్రామ పంచాయతీల కార్యదర్శులకు ఈ సర్క్యులర్ ప్రతుల ద్వారా ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు. గ్రామ పంచాయతీల్లో నిర్వహించే గ్రామ సభలు, పాలకవర్గ సమావేశాలు, ఇతర అధికారిక సమావేశాలకు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ లను అనుమతించాలని ఆ సర్క్యులర్ లో పేర్కొన్నారు. పారదర్శకంగా, నిబంధనల ప్రకారం సభలు, సమావేశాలు, అధికారిక కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు సమావేశాల వివరాలు, మినిట్స్, తీర్మానాలను పకడ్బందీగా నమోదు చేయాలని ఆ సర్క్యులర్‌లో సూచించారు. తగు పోలీస్ భద్రతా ఏర్పాట్లు కూడా చేసుకోవాలని సూచించారు.అలాగే అవసరమైన చోట సిసిటీవి, ఆడియో -- వీడియో రికార్డింగ్, సమావేశాల నిర్వహణలో ప్రజలు, వార్డు సభ్యుల భద్రత, అనధికార వ్యక్తుల ప్రవేశ నియంత్రణ, పోలీస్ అధికారులతో సమన్వయం వంటి అంశాలపై ప్రత్యేక మార్గదర్శకాలు జారీ చేశారు. సమావేశాలకు సంబంధించిన రికార్డులను భద్రపరచడంతో పాటు, అవసరమైన సందర్భాల్లో మీడియా ప్రతినిధులకు ప్రభుత్వ నిబంధనల మేరకు సహకరించాలని సూచించారు.ఈ మార్గదర్శకాలను గ్రామ పంచాయతీల స్థాయిలో అమలు చేసి, సంబంధిత నివేదికలను ఉన్నతాధికారులకు సమర్పించాలని మండల పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు.ప్రజా సమావేశాలు పారదర్శకంగా, క్రమబద్ధంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపట్టడం పట్ల చుక్క గంగారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ప్రజా వాణిలో ఇచ్చిన విజ్ఞాపన పత్రం పై స్పందించి ప్రత్యేక సర్క్యులర్ జారీ చేయించిన జిల్లా కలెక్టర్ లకు, జిల్లా ఉన్నతాధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# గిరిజన విద్యా, ఉద్యోగ అవకాశాలు, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

- మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కి ఎమ్మెల్యే జారే ఆదినారాయణ వినతి



ప్రజాదివాస్
హైదరాబాద్‌లో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, వికలాంగులు మరియు సీనియర్ సిటిజన్ల సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని వారి చాంబర్‌లో అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ ఏజెన్సీ విద్యార్థి సంఘాల ప్రతినిధులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ తమ నియోజకవర్గానికి సంబంధించిన పలు గిరిజన విద్యా, ఉద్యోగ మరియు సంక్షేమ సమస్యలను వినతిపత్రం రూపంలో సమర్పించి వాటిని త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. ముఖ్యంగా ములకలపల్లి మండలంలోని గిరిజన బాలికల ఉన్నత విద్య కొరకు నూతనంగా ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఏజెన్సీ ప్రాంతాలలో గిరిజన యువతకు దక్కాల్సిన 75% శాతం జీవోను పునరుద్ధరించి/సమర్థవంతంగా అమలు చేయాలని మరియు రాబోయే నూతన పోలీస్ కానిస్టేబుల్ నియామకాల్లో ఏజెన్సీ ప్రాంత విద్యార్థులకు, నిరుద్యోగ యువతకు ప్రాధాన్యత కల్పించి న్యాయం చేయాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు...

# వంగర గురుకులంలో విద్యార్థుల భద్రతపై ప్రశ్నలు

ప్రజాదివాస్
భీమదేవరపల్లి మండలం,వంగరలోని డాక్టర్ పి.వి. నర్సింహారావు బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థుల భద్రతపై ఆందోళన వ్యక్తమవుతోందని బీజేపీ జిల్లా కార్యదర్శి పైడిపెల్లి పృథ్వీరాజ్ గౌడ్ అన్నారు. గురుకుల విద్యాసంస్థల్లో విద్యార్థులకు భరోసా కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు.తొమ్మిదో తరగతి చదువుతున్న ఓ విద్యార్థిని అక్క ఆత్మహత్య చేసుకోవడంతో అంత్యక్రియలకు వెళ్లి తిరిగి వచ్చిన విద్యార్థినిని పాఠశాలలో కొనసాగించేందుకు ప్రిన్సిపాల్ నిరాకరించారన్న ఆరోపణలు ఆందోళన కలిగిస్తున్నాయని తెలిపారు. 'మీ పాప ఆత్మహత్య చేసుకోదనే గ్యారంటీ ఏంది' అని ప్రిన్సిపాల్ ప్రశ్నించినట్లు తల్లిదండ్రులు ఆరోపించడం బాధాకరమన్నారు.గతంలో ఇదే గురుకులంలో పదో తరగతి విద్యార్థిని శ్రీవర్షిత ఆత్మహత్యకు పాల్పడిన ఘటనను గుర్తుచేస్తూ, అప్పట్లోనూ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయుల వేధింపులపై తల్లిదండ్రులు ఆరోపణలు చేశారని తెలిపారు. అలాగే 10 రోజుల క్రితం గట్లనర్సింగపూర్‌కు చెందిన ఓ బాలిక ఆత్మహత్యకు సిద్ధపడిన ఘటన కూడా చోటుచేసుకుందని, ఇలాంటి వరుస ఘటనల నేపథ్యంలో గురుకులాల్లో విద్యార్థుల భద్రత, మానసిక స్థితి, పర్యవేక్షణపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు.అక్కను కోల్పోయిన బాధలో ఉన్న కుటుంబానికి భరోసా ఇవ్వాల్సింది పోయి, చెల్లి చదువుకు ఆటంకం కలిగించడం సమంజసం కాదన్నారు. ఈ ఘటనపై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి నిష్పక్షపాత విచారణ చేపట్టాలని, విచారణ పూర్తయ్యే వరకు ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రిన్సిపాల్, స్టాఫ్‌పై సస్పెన్షన్ సహా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్టాఫ్‌ను వెంటనే బదిలీ చేసి కొత్త సిబ్బందిని నియమించాలని కోరారు.రాష్ట్రంలోని అన్ని గురుకులాల్లో విద్యార్థుల భద్రత, మానసిక ఆరోగ్యం, ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక



పర్యవేక్షణ వ్యవస్థ ఏర్పాటు చేయాలని, గురుకులాలు విద్యార్థులకు భయాన్ని కాదు.. భవిష్యత్తుపై భరోసాను కల్పించాలని పృథ్వీరాజ్ గౌడ్ కోరారు.

# విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్ పంపిణీ చేసిన పాలకవర్గం

ప్రజాదివాస్





తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న ప్రత్యేక పాఠశాల యూనిఫామ్‌లను బొప్పాన్ పల్లి గ్రామంలో శుక్రవారం పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ ముంగి అమృత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు యూనిఫామ్‌లను అందజేశారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న యూనిఫామ్‌లను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ అమృత్ సూచించారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మంజుల, ఉపాధ్యాయురాలు రాధిక, ఉప సర్పంచ్ రాములు, మాజీ సర్పంచ్ బాలయ్య, మండల మైనార్టీ అధ్యక్షుడు సయ్యద్ షకీల్, వార్డు సభ్యులు శిరోమణి, ప్రవీణ్ కుమార్, సురేఖ, దస్తమ్మ, గ్రామ పెద్దలు, గ్రామస్తులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.విద్యార్థులకు యూనిఫామ్‌లు పంపిణీ చేయడంతో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.

# అభివృద్ధితో ప్రజల గుండెల్లో నిలిచిన నాయకుడుమంత్రి దామోదర రానరసింహ

ప్రజాదివాస్
అందోల్ నియోజకవర్గం మునిపల్లి మండలం గార్లపల్లి గ్రామం మారుమూలన ఉన్న గ్రామాలు మంత్రి దామోదర గారి ఆలోచనతో జీవం పోసుకుంటున్నాయి... అభివృద్ధి పనులతో కొత్త ఆశలు చిగురిస్తున్నాయి... ఎన్నో ఏళ్ల ఎదురుచూపులకు నేడు పరిష్కారం లభిస్తోంది!మంత్రి దామోదర రాజనర్సింహ గారి కృషితో 17.70 కోట్లతో సింగూరు బ్యాక్ వాటర్, మునిపల్లి మండలం గార్లపల్లి సమీపంలో హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి.ఈ వంతెన పూర్తయితే 30 గ్రామాల ప్రజలకు మండల కేంద్రం, జిల్లా కేంద్రానికి రాకపోకలు సులభతరం కానున్నాయి. సుమారు 20 కిలోమీటర్ల ప్రయాణ దూరం తగ్గనుంది. బుదేరా సిరూర్ రోడ్డు ద్వారా సింగూరు బ్యాక్ వాటర్ అంచున ఉన్న సుమారు 20 గ్రామాలకు కొత్త జీవం పోసే మంత్రి ఆలోచన ఇది. ఇది కేవలం ఒక బ్రిడ్జి కాదు...మారుమూల గ్రామాల భవిష్యత్తుకు వేసిన బంగారు బాట! ఎన్నో ఏళ్లుగా అభివృద్ధికి దూరంగా ఉన్న గ్రామాలు... మంత్రి దామోదర గారి దూరదృష్టితో నేడు అభివృద్ధి బాటలో అడుగులు వేస్తున్నాయి. సింగూరు బ్యాక్ వాటర్ ప్రాంతం భవిష్యత్తులో అద్భుతమైన టూరిజం స్పాట్‌గా మారే దిశగా ఈ అభివృద్ధి ఒక గొప్ప అడుగు. ఎవరు ఊహించని స్థాయిలో అభివృద్ధి




పనులు...ప్రజలు ఊహించిన దానికంటే గొప్పగా మార్పు...మాటలతో కాదు... చేతలతో నిరూపిస్తున్న మంత్రి దామోదర రాజనర్సింహ గారు! ప్రజల కష్టాలను అర్థం చేసుకునే నాయకుడు...మారుమూల గ్రామాలకు జీవం పోసే నాయకుడు...అభివృద్ధిని ప్రజల గడపకు తీసుకెళ్లే నాయకుడు...మన దామోదర రాజనర్సింహ గారు!ప్రజల కోసం... ప్రాంత అభివృద్ధి కోసం... తెలంగాణ భవిష్యత్తు కోసం!